# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 315, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ బుధవారం -19 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948


## రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కార్ భరతం పడుతాం.. కేటీఆర్ హెచ్చరిక



కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టుపై కక్షగట్టొద్దని మొత్తుకున్నా విషం తప్ప విషయం లేని ముఖ్యమంత్రి వినిపించుకోలేదు. కళ్ల ముందే పచ్చని పంటలు ఎండుతున్నాయని వ్యవసాయ శాఖ సమర్పించిన ప్రాథమిక

హైదరాబాద్ : కాంగ్రెస్ పాలనలో రైతన్నలను కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. సాగుకు సరిపడా విద్యుత్, నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయి. రైతు రుణమాఫీ కాక, రైతు భరోసా నిధులు విడుదల కాకపోవడంతో అన్నదాతలు దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోంది. సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తోంది. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. ముంచుకొస్తున్న ముప్పును ముందే హెచ్చరించినా.. ఈ తెలివిలేని కాంగ్రెస్ సర్కారు తలకెక్కలేదు అని కేటీఆర్ విమర్శించారు.

నివేదిక రాష్ట్ర ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని కేటీఆర్ పేర్కొన్నారు. ఓవైపు రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక అన్నదాత అల్లాడుతున్న సమయంలో గోరి చుట్టు మీద రోకలి పోటులా పంటలు ఎండటంతో రైతు బతుకు ఆగమైంది. ఇది కాలం తెచ్చిన కరువు కాదు, కాంగ్రెస్ కక్షగట్టి తెచ్చిన కరువు కాబట్టి రైతులను ఆదుకునే పూర్తి బాధ్యత ముఖ్యమంత్రిదే. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో.. ఎండిన ప్రతి ఎకరానికి వెంటనే రూ. 25 వేల నష్ట పరిహారం ప్రకటించి వెంటనే చెల్లించాలి. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకోవాలని చూస్తే రైతులతో కలిసి కాంగ్రెస్ సర్కారు భరతం పడతాం అని కేటీఆర్ హెచ్చరించారు. జై కిసాన్.. జై తెలంగాణ.. అని కేటీఆర్ నినదించారు.

## తెలంగాణకు చల్లని కబురు!



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెల ప్రారంభం నుంచే ఉష్ణోగ్రతలు భారీగా పెరిపోవడంతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. ఉదయం 9 గంటల తర్వాత బయటికి రావాలంటేనే జంకుతున్నారు. ఇక, సాయంత్రం 5 గంటల వరకు ఎండ తీవ్రత ఉంటోంది. పలు ప్రాంతాల్లో వడగాలులు కూడా మొదలయ్యాయి. మిగతా..2లో

## చిన్న కేసుల్లోనూ సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వాల్సి రావడం దారుణం : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : : దేశంలో ట్రయల్ కోర్టుల తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. చాలా సాధారణ కేసుల్లో కూడా దర్యాప్తు పూర్తయినప్పటికీ ట్రయల్ కోర్టులు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడాన్ని అత్యున్నత న్యాయస్థానం తప్పుపట్టింది. ప్రజాస్వామ్య దేశంలో పోలీసుల రాజ్యంలోలా పని చేయకూడదని సూచించింది. మిగతా..2లో

# 42శాతం బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ క్యాబినెట్ ఆమోదం..

## తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్‌లో కీలక నిర్ణయం

- ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు అమలుకు రెడీ
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 కు కేబినెట్ ఆమోదం
- హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని మంత్రిమండలి నిర్ణయించింది
- ప్రతిష్టాత్మకమైన ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కి ఆమోదం
- మే నెలలో జరగబోయే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి వచ్చే అతిథులకు ఏ లోటూ లేకుండా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు
- ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 90 పోస్టులను మంజూరు



హైదరాబాద్ : : తెలంగాణలో 42శాతం బీసీ రిజర్వేషన్లను అమలు చేయడంతో పాటు ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును అమలు చేయాలని క్యాబినెట్ నిర్ణయించింది. రీజినల్ రింగ్ రోడ్డు బఫర్ పరిధి విస్తరణతో పాటు పలు కీలక అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సమావేశమైన క్యాబినెట్ ఆమోద ముద్ర వేసింది.

తెలంగాణలో బీసీ రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై క్యాబినెట్‌లో కీలక నిర్ణయం

తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది. ఎస్సీ వర్గీకరణపై జస్టిస్ అక్తర్ మిగతా..2లో

## 'నవభారతదేశం'లో ఎల్ఒపికి మాట్లాడే అనుమతి లేదు



## ఏఐ-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, యువ మేధావి సిద్ధార్థ్ నంద్యాలను అభినందించిన సీఎం చంద్రబాబు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన ఏఐ -సర్టిఫైడ్ ప్రొఫెషనల్, భారత సంతతికి చెందిన అమెరికన్ విద్యార్థి సిద్ధార్థ్ నంద్యాల కలుసుకున్నారు. కేవలం ఏడు సెకన్లలో గుండె జబ్బులను గుర్తించగల కృత్రిమ మేధస్సు ఆధారిత అప్లికేషన్ 'సిర్కాడియావి'ని సిద్ధార్థ్ అభివృద్ధి చేశాడు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన సిద్ధార్థ్ కుటుంబం అమెరికాలో స్థిరపడింది. 14 ఏళ్ల సిద్ధార్థ్ ఒరాకిల్, ఏఐ లచేత గుర్తింపు పొందిన %ూ×% నిపుణుడిగా పని చేస్తున్నాడు. ఈ క్రమంలోనే హృదయ సంబంధ వ్యాధులను ముందస్తుగా గుర్తించడంలో విప్లవాత్మకంగా మార్చడానికి ఒక యాప్‌ను సిద్ధార్థ్ రూపొందించాడు. ఈ యాప్, స్మార్ట్‌ఫోన్ ఆధారిత మిగతా..2లో

## లెక్క తేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం.. క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్

- ఏ పరీక్షలోనైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం'
- 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలి
- మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది



హైదరాబాద్ :: ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులసర్వే నిర్వహించామని.. సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కులాల లెక్క తేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశామని వివరించారు. బీసీ సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. బీసీ సంఘాల నాయకులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మిగతా..2లో

## ఈ నెలాఖరు నాటికి వాట్సాప్ ఈ-గవర్నెన్స్ లో 300 రకాల సేవలు



- గతంలో చంద్రబాబు పౌరసేవలను ఈ-సేవగా మార్చారన్న లోకేశ్
- యువగళం పాదయాత్రతో ప్రజాసమస్యలు పూర్తిగా అర్థం చేసుకున్నానని వెల్లడి
- అందుకే వాట్సాప్ ఈ-గవర్నెన్స్ తీసుకువచ్చామని వివరణ

అమరావతి : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తీసుకువచ్చిన వాట్సాప్ ఈ-గవర్నెన్స్ విధానంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు.

# పెద్ద ఎత్తున ప్రైవేటు, విదేశీ వర్సిటీలను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి

## విశాఖలో ఏఐ వర్సిటీ, అమరావతిలో స్పోర్ట్ వర్సిటీ ఏర్పాటు చేయాలి

- క్రమబద్దీకరణ సవరణ బిల్లు-2025ను మంత్రి నారా లోకేశ్ శాసనసభలో ప్రవేశపెడుతూ...
- అమరావతిలో బిట్స్ ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్న మంత్రి
- అమరావతిలో డీప్ టెక్, విశాఖలో ఏఐ వర్సిటీలు రాబోతున్నాయని వెల్లడి
- ప్రైవేటు యూనివర్సిటీల సవరణ బిల్లు చర్చలో ఈ విషయాలను వెల్లడించిన లోకేశ్
- ఆంధ్రకేసరి యూనివర్సిటీని 2022లో ఎటువంటి శాంక్షన్ పోస్టులు లేకుండా ప్రకాశం జిల్లాలో ఏర్పాటు
- గ్రీన్ ఫీల్డ్ వర్సిటీ ఏర్పాటు చేయాలంటే టాప్-100 గ్లోబల్ వర్సిటీతో జాయింట్ డిగ్రీ ఉండాలి



అమరావతి : రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రైవేటు, విదేశీ విశ్వవిద్యాలయాలను ప్రోత్సహించాలని నిర్ణయిం చినట్లు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. దేశంలో పేరెన్నికగన్న బిట్స్ ను అమరావతిలో ఏర్పాటుకు 70 ఎకరాలు కేటాయిస్తూ ఇటీవల కేబినెట్ ఆమోదించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. టాటా గ్రూప్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాసు, యూనివర్సిటీ ఆఫ్ టోక్యోతో కలిసి డీప్ టెక్ యూనివర్సిటీ చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీనిని సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారని అన్నారు. మిగతా..2లో

## సమయం ఇవ్వండి.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ.. ఎందుకో తెలుసా..?



హైదరాబాద్ : పెద్దన్నను కలిసేందుకు ముప్పై మూడోసారి హస్తినకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి.. అఖిలపక్షంతో వస్తున్నాం సమయం ఇవ్వాలని ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీకి సీఎం రేవంత్ సోమవారం లేఖ రాశారు.. మిగతా..2లో

## బిల్ గేట్స్, బాబు మధ్య మరో భేటీ.. ఈ సారి ఢిల్లీలో..



అమరావతి : మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు, గేట్స్ ఫౌండేషన్ అధినేత బిల్ గేట్స్ తో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు భేటీ కానున్నారు. మంగళవారం ఢిల్లీ వెళ్లనున్న చంద్రబాబు బుధవారం బిల్ గేట్స్ తో సమావేశమవుతారు.

## అంతరిక్షం నుండి తిరిగివస్తున్న సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ



- అంతరిక్షంలో తొమ్మిది నెలలు గడిపిన సునీతా విలియమ్స్
- ఎట్టకేలకు భూమికి తిరిగివస్తున్న వైనం
- భారత ప్రజల హృదయాలలో సునీతా విలియమ్స్ స్థానం ప్రత్యేకమన్న మోదీ
- ఆమె ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నట్లు లేఖలో వెల్లడి

న్యూఢిల్లీ :భారత సంతతికి చెందిన సునీతా విలియమ్స్ 9 నెలల తర్వాత భూమికి తిరిగి వస్తున్నారు. ఈ సందర్భంగా మిగతా..2లో

# తెలంగాణకు చల్లని కబురు!

మొదటి పేజి తరువాయి

దీంతో ప్రజలు పగటిపూట ఇంటి నుంచి బయటికి రావాలంటేనే భయపడిపోతున్నారు. ఈ నేపథ్యంలో, తాజాగా, వాతావరణ శాఖ తెలంగాణ ప్రజలకు చల్లని కబురు చెప్పింది. మార్చి నెలలోనే ఐదు రోజులపాటు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణ రాష్ట్రంలో మార్చి 21వ తేదీ నుంచి వానలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. మార్చి 21 నుంచి 25 వరకు మొత్తం ఐదు రోజులపాటు వానలు పడతాయని పేర్కొంది. ఇక, నేటి నుంచి మూడు రోజులపాటు ఉదయం వేళ పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం నాటి వాతావరణంలో ఎలాంటి మార్పు లేదని పేర్కొంది. ఈరోజు ఉష్ణో గ్రతలు ఎక్కువగానే ఉండనున్నాయి.. అయితే, ఆ తర్వాత క్రమంగా ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. కాగా, గత నెల రోజులుగా మండిపోతున్న ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు వాతావరణ శాఖ ఇచ్చిన సమాచారంతో ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. మరి కొద్ది రోజుల్లో కురుస్తాయన్న వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. వర్షాలు పడితే వాతావరణం చల్లబడుతుందని ఆశిస్తున్నారు. ఎండవేడిమి, ఉక్కపోత నుంచి కొన్ని రోజులపాటైనా ఉపశమనం లభిస్తుందని భావి స్తున్నారు. అయితే, మార్చి 25 తర్వాత మాత్రమం మళ్లీ ఉష్ణోగ్రతలు పెరుగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. దీంతో పగటిపూట అనవసరమైన ప్రయాణాలు చేయకుంటేనే మంచిదని వాతావరణ శాఖ అధికారులు, ఆరోగ్య నిపుణులు ప్రజలకు సూచిస్తున్నారు. ఏవైనా పనులుంటే ఉదయం, సాయంత్రంపూట చేసుకోవాలంటున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో పగటిపూట ప్రయాణం చేయాల్సి వస్తే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. తమ వెంట తాగునీరు, గొడుగు లాంటి వాటిని తీసుకెళ్లాలని చెబుతున్నారు.

## చిన్న కేసుల్లోనూ సర్వోన్నత న్యాయస్థానం
## తీర్పు ఇవ్వాల్సి రావడం దారుణం : సుప్రీంకోర్టు

మొదటి పేజి తరువాయి

ఒక చిన్న కేసులో బెయిల్ కోసం దాఖలైన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది. 'ఒక ప్రజాస్వామ్య దేశంలో పోలీసుల రాజ్యంలోలా పని చేయకూడదు. చట్టం అమలుచేసే కొన్ని సంస్థలు నిజాలతో సంబంధం లేకుండా కొందరిని నిర్బంధించేందుకు ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తాయి. అలా చేయడం ఆమోదయోగ్యం కాదు. రెండు దశాబ్దాల క్రితం.. చిన్న కేసుల్లో బెయిల్ పిటిషన్లు హైకోర్టు, సుప్రీంకోర్టులకు చాలా అరుదుగా వచ్చేవి. ట్రయిల్ కోర్టు స్థాయిలో పరిష్కారం కావాల్సిన కేసులకు సంబంధించి బెయిల్ పిటిషన్‌లు ట్రయల్ కోర్టుల్లోనే పరిష్కారమయ్యేవి. ఇప్పుడు చిన్న కేసుల విషయంలో కూడా అత్యున్నత న్యాయస్థానం తీర్పు ఇవ్వడమనేది దిగ్భ్రాంతి కలిగిస్తోంది. అనవసరంగా వ్యవస్థపై భారం పడుతోంది.' అని జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొన్నది. ఒక చిన్న కేసులో రెండేళ్లకు పైగా కస్టడీలో ఉన్న నిందితుడికి సుప్రీంకోర్టు ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు పూర్తయ్యి ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ నిందితుడి బెయిల్ పిటిషన్‌ను ట్రయల్ కోర్టు, గుజరాత్ హైకోర్టు తిరస్కరించాయి. మేజిస్ట్రేట్‌లు విచారించగలిగే కేసుల్లో బెయిల్ విషయాలను సుప్రీంకోర్టు ముందుకు తీసుకురావడం దురదృష్టకరమని అభయ్ ఎస్ ఓకా అసహనం వ్యక్తంచేశారు. సుప్రీంకోర్టు ఈ అంశాన్ని గురించి ప్రస్తావించడం ఇదే తొలిసారి కాదని అన్నారు. చిన్నచిన్న నేరాలకు సంబంధించిన కేసుల్లోనూ బెయిల్ మంజూరు చేయడంలో ట్రయల్ కోర్టులు, హైకోర్టులు మరింత ఉదారవాద వైఖరితో వ్యవహరించాలని సూచించారు.

## 'నవభారతదేశం'లో ఎల్‌ఒపికి మాట్లాడే అనుమతి లేదు

న్యూఢిల్లీ : ప్రజాస్వామ్య దేశంలో లోక్‌సభ ప్రతిపక్ష నేత (ఎల్‌ఒపి)ని పార్లమెంటులో మాట్లాడేందుకు అనుమతించాలని కానీ 'నవ భారతదేశం'లో వారికి అనుమతి ఇవ్వబడదని రాహుల్‌గాంధీ విమర్శించారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం ఉదయం లోక్‌సభలో మహాకుంభమేళాపై ప్రధాని మోడీ ప్రకటన చేశారు. మహాకుంభమేళా ఒక మైలురాయి అని, ఈ ప్రకటనపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేయడంతో లోక్‌సభ కొద్ది సేపు వాయిదా పడింది. పార్లమెంట్ ఎదుట మీడియాతో రాహుల్ గాంధీ మాట్లాడారు. జనవరి 29న ప్రయాగ్‌రాజ్‌లోని కుంభమేళాలో జరిగిన తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించాలని ప్రధాని మోడీకి సూచించారు. ఈ అంశాన్ని సభలో కూడా మాట్లాడాలనుకుంటున్నానని అన్నారు. ప్రధాని ప్రకటనకు తాను మద్దతు ఇవ్వాలనుకున్నానని, కుంభమేళా మన సంప్రదాయం, చరిత్ర, సంస్కృతి అని అన్నారు. అయితే కుంభమేళా తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రధాని నివాళులర్పించలేదని కూడా ఫిర్యాదు వచ్చిందని అన్నారు. మరో విషయం కుంభమేళాకు వెళ్లిన యువతకు ప్రధాని ఉపాధి చూపాలని, వారికి ఉపాధి అవసరమని అన్నారు. ఉపాధి అంశంపై కూడా ప్రధాని ప్రకటన చేయాల్సి వుందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మీకు మాట్లాడేందుకు అనుమతి లేదా అన్న మీడియా ప్రశ్నకు సమాధానమిస్తూ.. ప్రజాస్వామ్య నిర్మాణం ప్రకారం ఎల్‌ఒపిని మాట్లాడేందుకు అనుమతించాలని, కానీ అనుమతి ఇవ్వబడదని, ఇది నవ భారతదేశమని అన్నారు. వయనాడ్ కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ కూడా ఈ అంశంపై స్పందించారు. ఈ అంశంపై ప్రతిపక్షాలకు కూడా అభిప్రాయాలు ఉన్నాయని, వారు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడంలో ఎటువంటి అడ్డంకులు ఉండకూడదని అన్నారు.

## సమయం ఇవ్వండి..
## ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి లేఖ.. ఎందుకో తెలుసా..?

మొదటి పేజి తరువాయి

బీసీ రిజర్వేషన్ల బిల్లుకు కేంద్ర మద్దతు కోరారు. విద్యా ఉద్యోగ స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో రెండు బిల్లులకు ఆమోద ముద్ర పడింది. పార్లమెంట్ ఆమోదం పొందేలా కలిసి కట్టుగా కృషి చేసేందుకు అఖిలపక్షాలు సంసిద్ధమయ్యాయి. సభలో చెప్పినట్టుగా రేవంత్ సర్కార్ పార్లమెంట్‌లో బీసీ బిల్లుల ఆమోదం కోసం ప్రయత్నాలు ముమ్మరం చేసింది.. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ ప్రతినిధులతో ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించింది. ఈ మేరకు సమయం ఇవ్వాల్సిందిగా ప్రధానికి లేఖ రాశారు సీఎం రేవంత్ రెడ్డి.. బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులను శాసనసభ ఆమోదించిన విషయాలను ప్రస్తావించిన సీఎం రేవంత్ రెడ్డి.. సమయం ఇవ్వాలని కోరారు.. తెలంగాణలో ఇప్పుడు విద్యా సంస్థలు, ఉద్యోగాల్లో , షెడ్యూల్ కులాలు 15 శాతం, షెడ్యూల్ తెగలు 7శాతం, మైనార్టీలు 4 శాతం, %దీజ%లకు 23 శాతం రిజర్వేషన్లు వున్నాయి. ఐతే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కులగుణ నివేదిక ప్రకారం బీసీలు 56.36 శాతం . ఆ మేరకు రిజర్వేషన్ల పెంపుఆవశ్యకతను వివరిస్తూ కేంద్ర మద్దతు కోరనుంది అఖిలపక్షం.. అపాయింట్‌మెంట్ కోరుతూ పెద్దన్నకు లేఖ వెళ్లింది. ఇక ప్రధాని కార్యాలయం నుంచి పిలుపే తరువాయి అఖిలపక్షం ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలవనుంది..

కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్?కు మరో లేఖ..

ఇదిలాఉంటే.. సీఎం రేవంత్ రెడ్డి కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్?కు మరో లేఖ రాశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్ పేరును "పొట్టి శ్రీరాములు చర్లపల్లి రైల్వే టెర్మినల్ స్టేషన్" గా మార్చాలని కోరుతూ కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు సీఎం లేఖ రాశారు. తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్? రెడ్డి పేరును పెట్టడంతో.. పొట్టి శ్రీరాములు పేరును చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పెట్టాలని సీఎం రేవంత్? రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

## ఏఐ-సర్టిఫైడ్ ప్రొఫెషనల్, యువ మేధావి
## సిద్ధార్థ్ నంద్యాలను అభినందించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



గుండె ధ్వని రికార్డింగ్‌లను ఉపయోగిస్తుంది. 96 శాతానికి పైగా ఖచ్చితత్వ రేటును సాధించింది. దీనిని ఇప్పటికే యునైటెడ్ స్టేట్స్‌లో 15,000 మందికి పైగా రోగులు, భారతదేశంలో 700 మంది రోగులపై పరీక్షించారు. వీరిలో గుంటూరు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌లోని రోగులను సైతం పరీక్షించారు. సిద్ధార్థ్ స్వయంగా స్మార్ట్‌ఫోన్ ఉపయోగించి ఆసుపత్రిలోని రోగులపై పరీక్షలు నిర్వహించారు. సిద్ధార్థ్ సాధించిన పురోగతి గురించి తెలుసుకున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆయనను సచివాలయానికి ఆహ్వానించి, ఆయన సాధించిన విజయాన్ని స్వయంగా అభినందించారు. దాదాపు అరగంట పాటు జరిగిన ఈ సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సిద్ధార్థ్ ప్రొఫైల్‌ను సమీక్షించి, కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణ ఆవిష్కరణలలో ఆయన తన పనిని కొనసాగించాలని ప్రోత్సహించారు. సైన్స్ అండ్ టెక్నాలజీకి గణనీయమైన కృషి చేస్తున్న ప్రపంచ తెలుగు ప్రతిభ కోసం తన దార్శనికతను ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి సిద్ధార్థ్‌కు పూర్తి మద్దతు ఉంటుందని సీఎం హామీ ఇచ్చారు. అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా సిద్ధార్థ్ కు అభినందనలు తెలిపారు. ఈ సమావేశంలో యువ ఆవిష్కర్తతో పాటు అతని తండ్రి మహేష్, ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు సోషల్ మీడియాలో సిద్ధార్థ్ చేసిన పని పట్ల తన ప్రశంసలను పంచుకున్నారు. "ఈ 14 ఏళ్ల బాలుడు గుండె సంబంధిత సమస్యలను గుర్తించడం సులభతరం చేశాడు! డల్లాస్‌కు చెందిన యువ ఏఐ ఔత్సాహికుడు, ఒరాకిల్, ఌ=వీ రెండింటి నుండి సర్టిఫికేషన్‌లను కలిగి ఉన్న ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడైన ఏఐ-సర్టిఫైడ్ ప్రొఫెషనల్ సిద్ధార్థ్ నంద్యాలను కలవడం చాలా ఆనందంగా ఉంది. సిద్ధార్థ్ యాప్, సర్కాడియన్ ఏఐ, గుండె సంబంధిత సమస్యలను క్షణాల్లో గుర్తించగల వైద్యపరమైన పురోగతి." అని చంద్రబాబు పేర్కొన్నారు. "మానవజాతి ప్రయోజనం కోసం సాంకేతికతను ఉపయోగించడంలో సిద్ధార్థ్ అసాధారణ ప్రతిభ, అంకితభావం చాలా ఆకట్టుకుంది. ఇంత చిన్న వయస్సులో, అతను మనందరికీ ఒక ప్రేరణ. ఆరోగ్య సంరక్షణ సాంకేతికత పట్ల అతని మక్కువను కొనసాగించమని హృదయపూర్వకంగా ప్రోత్సహిస్తున్నాను. అతని అన్ని ప్రయత్నాలలో పూర్తి మద్దతుకు హామీ ఇస్తున్నాను." అంటూ సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లకు తెలంగాణ క్యాబినెట్ అమోదం..

మొదటి పేజి తరువాయి

ఇచ్చిన సవరణ నివేదికకు మంత్రి మండలి అమోదం తెలిపింది.

మంత్రి వర్గ నిర్ణయాలు ఇవే..

గురువారం రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణలో చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ, కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) వివరాలు నమోదు చేసుకోవడానికి రెండోసారి ఇచ్చిన గడువు పూర్తయిన నేపథ్యంలో ఆ వివరాలను మంత్రిమండలి సమగ్రంగా చర్చించింది. ఎస్సీ వర్గీకరణపై వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలను పరిగణలోకి తీసుకుని మరోసారి అధ్యయనం చేసిన జస్టిస్ షమీమ్ అక్తర్ నివేదికను మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది. ఎస్సీ వర్గీకరణపై భవిష్యత్తులో ఎలాంటి న్యాయపరమైన చిక్కులు రాకుండా ఉండే విధంగా శాసనసభ సమావేశాల్లో బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ప్రతిష్టాత్మకమైన ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ కి ఆమోదం. శ్రీశైలం హైవేకు నాగార్జునసాగర్ హైవే మధ్య ప్రాంతంలో ఓఆర్ఆర్ వెలుపలి నుంచి ఆర్ఆర్ఆర్ బయట 2 కిలోమీటర్ల ప్రాంతం వరకు దాదాపు 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీ విస్తరించి ఉంటుంది. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో ఉన్న 36 గ్రామాలను ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారికీ కిందకు బదిలీ చేస్తూ తీర్మానించారు. ఫ్యూచర్ సిటీ మొత్తంగా 7 మండలాలు, 56 గ్రామాలతో విస్తరించి ఉంటుంది. ఫ్యూచర్ సిటీ అభివృద్ధి కోసం ప్రత్యేకంగా 90 పోస్టులను మంజూరు చేస్తూ ఆమోదించింది. హెచ్ఎండీఏ పరిధిని విస్తరించాలని మంత్రిమండలి నిర్ణయించింది. ఆర్ఆర్ఆర్ అవతల 2 కిలోమీటర్ల వరకు హెచ్ఎండీఏను విస్తరించారు. 11 జిల్లాల్లో 104 మండలాల్లో 1355 గ్రామాలు హెచ్ఎండీఏ పరిధిలోకి వస్తాయి. మహిళా సాధికారతకు పట్టం కడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి మిషన్ -2025 కు కేబినెట్ ఆమోదం. గ్రామాల్లో సెర్ప్ కింద, పట్టణాల్లో మెప్మాగా విడిపోయి ఉన్న మహిళా సంఘాలు ఇకనుంచి ఒకే గొడుకు కింద తెస్తూ తీర్మానం చేశారు. ః మహిళా స్వయం సహాయక సంఘాల్లో సభ్యత్వానికి కనీస వయసును



18 ఏండ్ల నుంచి 15 ఏండ్లకు కుదింపు. అలాగే సంఘాల్లో కొనసాగడానికి గరిష్ట వయసును 60 ఏండ్ల నుంచి 65 ఏండ్లకు పెంచారు. తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటుకు వీలుగా దేవాదాయ చట్టంలో సవరణలు చేశారు. 2025 - 2030 మధ్య ఐదేళ్లకు గాను టూరిజం పాలసీకి ఆమోదం తెలిపారు. రాష్ట్రంలో గుర్తించిన 27 ప్రాంతాలను ప్రత్యేక టూరిస్టు కేంద్రాలుగా తీర్చిదిద్దడం. ఆ ప్రాంతాల అభివృద్ధి చేయడంలో 15 వేల కోట్లకు తగ్గకుండా పెట్టుబడులను రాబట్టేలా పాలసీకి రూపకల్పన చేశారు. . మే నెలలో జరగబోయే మిస్ వరల్డ్ పోటీలకు 140 దేశాల నుంచి వచ్చే అతిథులకు ఏ లోటూ లేకుండా ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. 2024 పారా ఒలింపిక్స్ విజేత దీప్తి జీవాంజికి ప్రభుత్వం ఉద్యోగం ఇచ్చేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. తెలంగాణలో 10,954 గ్రామాలకు రెవెన్యూ అధికారుల నియమాకం చేపడతారు. పెద్ద గోల్కొండ సమీపంలో ఈఎస్ఐ ఆస్పత్రి నిర్మాణానికి 5 ఎకరాల భూమి కేటాయించారు. కొత్త రెవెన్యూ డివిజన్లు, మండలాలకు 361 పోస్టులకు అనుమతి. అలాగే, గురుకులాలకు మరో 330 పోస్టుల భర్తీకి అనుమతించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని గంధమల్ల రిజర్వాయర్ కెపాసిటీని 4.28 టీఎంసీ నుంచి 1.28 టీఎంసీకి తగ్గించాలని నిర్ణయించారు. లోక్ సభ నియోజకవర్గాల పునర్విభజన అంశంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి గారి నాయకత్వంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని తీర్మానం చేశారు. పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరక్కుండా ఉద్దేశంతో అఖిల పక్ష సమావేశంలో చర్చించి అందరి అభిప్రాయాలను కేంద్రానికి నివేదించాలని నిర్ణయించారు.

ఎస్సీ వర్గీకరణకు అమోదం..

తెలంగాణలో ఎస్సీల వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేస్తామని సీఎం తెలిపారు. ఈ మేరకు జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో కమిషన్ నియమించగా.. ఫిబ్రవరి 3న నివేదిక ఇచ్చిందని వివరించారు. ఈ నివేదికలోని సిఫార్సులను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించామన్నారు. కమిషన్ నివేదికను పునః పరిశీలించాలని వివిధ వర్గాల నుంచి 71 విజ్ఞప్తులు వచ్చాయని వాటిని పరిశీలించి సవరణ నివేదిక ఇవ్వాలని కమిషను ప్రభుత్వం కోరిందని వివరించారు. న్యాయపరమైన చిక్కులు లేకుండా చట్టం తీసుకువచ్చేందుకు.. సవరణ నివేదికను కమిషన్ ఇచ్చింది. దాన్ని బిల్లు రూపంలో అసెంబ్లీ ముందుకు తీసుకురానున్నట్టు తెలిపారు.

బీసీ రిజర్వేషన్ల పెంపు..

బీసీ కులగణన, రిజర్వేషన్ అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించారు. బీసీల రిజర్వేషన్లను 12 శాతానికి పెంచేం దుకు ముసాయిదా బిల్లు మంత్రివర్గం ముందుకు వచ్చింది. విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థలకు వేర్వేరు బిల్లులు తీసుకువచ్చి.. తీర్మానం చేయాలని నిర్ణయించాం. గతంలో బీసీ రిజర్వేషన్లను 31 శాతానికి పెంచుతూ కేంద్రానికి పంపించిన తీర్మానాన్ని వెనక్కు తీసుకోనున్నారు. ఒక తీర్మానం పెండింగ్‌లో ఉన్నప్పుడు మరో తీర్మానం చేయడం కుదరనందువల్ల ఇందుకు నిర్ణయించినట్టు చెప్పారు ప్రభుత్వం చెప్పినట్లు బలహీనవర్గాలకు 42% రిజర్వేషన్లు కల్పించేలా చట్టాన్ని తీసుకువచ్చి. అమలు చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తుందన్నారు. బలహీన వర్గాలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి ఉద్దేశించిన ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రిమండలి ఆమోదం తెలిపింది. అలాగే, విద్యా, ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రిమండలి తీర్మానించింది. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై ఏకసభ్య కమిషన్ సిఫారసులను మంత్రిమండలి ఆమోదముద్ర వేసింది. దీనిపై శాసనసభలో బిల్లును ప్రవేశపెట్టాలని తీర్మానం చేసినట్టు వివరించారు.

## లెక్క తేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం.. క్లారిటీ ఇచ్చిన సీఎం రేవంత్

మొదటి పేజి తరువాయి

బీసీ సంఘాల నేతలు రేవంత్ రెడ్డిని అభినందించారు. వెంటనే స్పందించిన రేవంత్.. ఈ అభినందనలు తనకు కాదు అందించాల్సింది.. రాహుల్ గాంధీకి అని వ్యాఖ్యానించారు. భారత్ జోడో యాత్ర సందర్భంగా అధికారంలోకి వచ్చిన రాష్ట్రాల్లో కులగణన నిర్వహిస్తామని రాహుల్ గాంధీ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. 'ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల సర్వే నిర్వహించాం. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచుకోవాలంటే ముందుగా జనాభా లెక్క తేలాలి. ఆ లెక్కలకు చట్టబద్ధత కల్పించాలి. అప్పుడే రిజర్వేషన్లు పెంచుకునేందుకు వీలుంటుంది. అందుకే రాష్ట్రంలో బీసీ కులసర్వే నిర్వహించుకున్నాం. అసెంబ్లీలో ఫిబ్రవరి 4కు ప్రత్యేక స్థానం ఉంది. అందుకే ఫిబ్రవరి 4ను సోషల్ జస్టిస్ డేగా ప్రకటించుకున్నాం' అని ముఖ్యమంత్రి వివరించారు. 'పక్కా ప్రణాళికతో మంత్రివర్గ ఉపసంఘం, అ తరువాత డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేసి ఒక టైం ఫ్రేమ్‌లో కులసర్వే పూర్తి చేశాం. మొదటి విడతలో కులసర్వేలో పాల్గొనని వారికోసం రెండో విడతలో అవకాశం కల్పించాం. పూర్తి పారదర్శకంగా కులసర్వేను పూర్తి చేశాం. ఏ పరీక్షలోనైనా మనం చేసిన పాలసీ డాక్యుమెంట్ నిలబడేలా జాగ్రత్తలు తీసుకున్నాం' అని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. 'దేశంలో ఏ రాష్ట్రంలో లెక్కలు తేల్చాలన్నా మన రాష్ట్రాన్ని ఆదర్శంగా తీసుకోవాలనేదే మా ఆలోచన. ఈ కులసర్వే చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుంది. ఇందులో మేం భాగస్వాములవడం మాకు గర్వకారణం. దీనిని బీసీ సోదరులు అర్థం చేసుకోవాలి.. దీన్ని తప్పుపడితే నష్టపోయేది బీసీ సోదరులే. కేవలం డాక్యుమెంట్ చేసి వదిలేయకుండా బిల్లు చేశాం. రాజకీయ పరమైన రిజర్వేషన్లు, విద్యా ఉద్యోగ రిజర్వేషన్ల కోసం వేర్వేరుగా రెండు బిల్లులు శాసనసభలో ఆమోదించుకున్నాం' అని రేవంత్ వివరించారు. 'జనగణనలో కులగణన ఎప్పుడూ జరగలేదు. జనగణనలో కులగణనను చేర్చితే సరైన లెక్క తేలుతుంది. మండల్ కమిషన్ కూడా బీసీల లెక్క 52 శాతం అని తేల్చింది. కానీ మేం కులసర్వే ద్వారా బీసీల లెక్క 56.36 శాతంగా తేల్చాం. లెక్కతేల్చడం కోసమే స్థానిక ఎన్నికలు వాయిదా వేశాం. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ బీసీలకు అండగా ఉంది. పీసీసీ అధ్యక్షులుగా పనిచేసినవారిలో ఎక్కువ మంది బీసీలే. ఈ కులగణన అందరికీ భగవద్గీత, బైబిల్, ఖురాన్ లాంటిది' అని సీఎం స్పష్టం చేశారు. 'ఈ కులగణన పునాది లాంటిది. ముందు అమలు చేసుకుని తరువాత అవసరాన్నిబట్టి సవరణలు చేసుకోవచ్చు. కులం ముసుగులో రాజకీయంగా ఎదగాలని అనుకునే వారి ట్రాప్‌లో పడకండి. ఈ సర్వేను తప్పుపడితే నష్టపోయేది మీరే. పునాదిలోనే అడ్డుపడితే మీకు మీరే అన్యాయం చేసుకున్నవారవుతారు. మీ హక్కుల సాధన కోసం మీరే నాయకత్వం వహించండి.. నేను మీకు మద్దతుగా నిలబడతా' అని రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

## ఈ నెలాఖరు నాటికి వాట్సాప్ ఈ-గవర్నెన్స్ లో 300 రకాల సేవలు

మొదటి పేజి తరువాయి

వాట్సాప్ ఈ-గవర్నెన్స్ ద్వారా 200 రకాల పౌరసేవలు అందించగలుగుతున్నామని, సర్టిఫికెట్ల జారీ ఎంతో సులభంగా మారిందని తెలిపారు. మార్చి నెలాఖరు నాటికి 300 పౌరసేవలు అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని చెప్పారు. గతంలో చంద్రబాబు పౌరసేవలను ఈ-సేవగా మార్చి ప్రజలకు వద్దకు పాలన తీసుకువెళ్లారని తెలిపారు. తాను గతేడాది నిర్వహించిన యువగళం పాదయాత్ర ద్వారా, రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా అర్థం చేసుకున్నానని వెల్లడించారు. ప్రభుత్వం నుంచి సేవలు అందుకోవాలంటే గతంలో ప్రజలు చేతులు కట్టుకుని నిల్చోవాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. ఈ పద్ధతి కాకుండా, సులభతరంగా పౌరసేవలు అందించాలని నిర్ణయించామని... అందులో భాగంగా వాట్సాప్ ఈ-గవర్నెన్స్ తీసుకువచ్చామని మంత్రి నారా లోకేశ్ వివరించారు.

## అంతరిక్షం నుండి తిరిగివస్తున్న సునీతా విలియమ్స్‌కు ప్రధాని మోదీ లేఖ

మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు సునీతా విలియమ్స్‌కు లేఖ రాశారు. మీరు భారతీయుల హృదయాల్లో నిలిచి ఉన్నారని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ సుమారు తొమ్మిది నెలల పాటు అంతరిక్ష కేంద్రంలో ఉన్నారు. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున గం.3.27 నిమిషాలకు వారు భూమి పైకి చేరుకుంటారని అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ రాసిన లేఖను కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ 'ఎక్స్' వేదికగా షేర్ చేశారు. మీరు వేల మైళ్ల దూరంలో ఉన్నప్పటికీ మా హృదయాలకు దగ్గరగానే ఉన్నారని పేర్కొన్నారు. భారత ప్రజలు మీరు ఆరోగ్యంగా ఉండాలని, ఈ మిషన్‌లో మీరు విజయం సాధించాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. మీరు తిరిగి వచ్చిన తర్వాత భారత్ లో పర్యటిస్తారని ఆశిస్తున్నాం అని మోదీ లేఖలో తెలిపారు.

## పెద్ద ఎత్తున ప్రైవేటు, విదేశీ వర్సిటీలను రాష్ట్రానికి రప్పించేందుకు కృషి

మొదటి పేజి తరువాయి



ఆంధ్రప్రదేశ్ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్దీకరణ సవరణ బిల్లు-2025ను మంత్రి నారా లోకేశ్ శాసనసభలో ప్రవేశపెడుతూ... దేశంలో విదేశీ విశ్వవిద్యాలయాలను కేంద్రప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తోందన్నారు. వివిధ ఫారిన్ వర్సిటీల క్యాంపస్ లను రాష్ట్రానికి రప్పించాలన్నది సభ్యుల మనోగతంగా మంత్రి పేర్కొన్నారు. 2016లో ప్రైవేటు వర్సిటీల చట్టం తేవడం జరిగిందని, గత ప్రభుత్వం దీనికి 5 సవరణలు చేసిందన్నారు. అవి యూజీసీ గైడ్ లైన్స్ కి విరుద్ధంగా ఉన్నాయన్నారు. గ్రీన్ ఫీల్డ్ వర్సిటీ ఏర్పాటు చేయాలంటే టాప్-100 గ్లోబల్ వర్సిటీతో జాయింట్ డిగ్రీ ఉండాలని నిబంధన విధించారు. ఈ విషయంలో యూజీసీ నిబంధనలు వేరుగా ఉన్నాయని మంత్రి తెలిపారు. పూర్తిస్థాయిలో చర్చించి, ఆ చట్టాన్ని సవరించాల్సి ఉందన్నారు. విశాఖలో ఏఐ వర్సిటీ, అమరావతిలో స్పోర్ట్ వర్సిటీ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో పలు ప్రైవేటు వర్సిటీలు ఎకనమిక్ డెవలప్ మెంట్ బోర్డుతో చర్చలు జరుపుతున్నాయని తెలిపారు. యూనివర్సిటీ ఆఫ్ టోక్యో, ఏఎంఈ వర్సిటీ ఫిలిప్పీన్స్ ఆసక్తి కనబర్చాయని చెప్పారు. ఇతర వర్సిటీల ప్రతినిధులు కూడా చర్చలకు వస్తున్నారన్నారు. పెద్ద ఎత్తున ప్రైవేటు రంగంలో భారత్ లో టాప్ వర్సిటీలతో పాటు విదేశీ యూనివర్సిటీలను ఏపీకి తెచ్చేవిధంగా ప్రోత్సహిస్తామని మంత్రి లోకేశ్ అన్నారు. కేవలం అమరావతి, విశాఖపట్నంకే కాకుండా అన్నిప్రాంతాలకు తెస్తామన్నారు. ఇన్సెంటివ్ లు అధికంగా ఇచ్చి రాయలసీమకు కూడా వర్సిటీలు రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. కనిగిరి ప్రాంతానికి ట్రిపుల్ ఐటీ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీని 2022లో ఎటువంటి శాంక్షన్ పోస్టులు లేకుండా ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దీనివల్ల ప్రొఫెసర్లు, సిబ్బంది కూడా ఇబ్బంది పడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ యూనివర్సిటీల బలోపేతానికి దాతలు కూడా ముందుకు వస్తున్నారన్నారు. ఇందుకోసం ప్రత్యేకమైన మెకానిజం ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీని కూడా అభివృద్ధి చేస్తామని చెప్పారు. తెలుగుదేశం పార్టీ, కూటమి ప్రభుత్వం ఎప్పుడూ విద్యకు ప్రాధాన్యత నిస్తుందని మంత్రి లోకేశ్ తెలిపారు. ప్రధానంగా ఉన్నత విద్యకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందన్నారు. 2016లో ప్రైవేటు వర్సిటీల ఏర్పాటుకు ఒక ప్రత్యేక చట్టాన్ని ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. చంద్రబాబు అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలనే ఉద్దేశంతో విశాఖపట్నానికి సెంచురియన్ వర్సిటీ మంజూరు చేసి, 75 ఎకరాలు, 4.75లక్షల చదరపు అడుగుల్లో భవనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. 23 ప్రోగ్రామ్ లలో 133 మంది అధ్యాపకుల ద్వారా 2,550 మంది విద్యార్థులు అక్కడ శిక్షణ పొందుతున్నారని చెప్పారు. దీనికి అనుబంధంగా 8 సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, 3 ఇంక్యుబేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయన్నారు. ఇందుకు సంబంధించిన ట్రస్ట్ పరిధి ఒడిశాలో ఉండటంతో కొన్ని పాలనాపరమైన సమస్యలను వారు ఎదుర్కోవాల్సి వచ్చిందని, సకాలంలో నిధులు వారికి రాలేదని తెలిపారు. ఈ వర్సిటీ అభివృద్ధికి స్పాన్సరింగ్ బాడీగా ఏపీలో అనుమతి ఇవ్వాలని, ఇన్‌కం ట్యాక్స్ సీయూటీఎఫ్ ఏపీ కింద ఉంచాలని కోరారు. వర్సిటీలకు సంబంధించి సవరణ చేయాలంటే శాసనసభ, మండలికి మాత్రమే అధికారం ఉందన్నారు. అందుకే ఈ సవరణ బిల్లు ప్రతిపాదిస్తున్నామని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. అంతకుముందుకు అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ మాట్లాడుతూ... రాష్ట్రంలోకి ప్రైవేటు విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతించే విషయమై పరిశీలించాలని కోరారు. బుచ్చయ్యచౌదరి మాట్లాడుతూ... రాష్ట్రం నుంచి లక్షలాది మంది విద్యార్థులు ఉన్నత విద్యకోసం ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. దీనివల్ల రాష్ట్ర సంపద కూడా పొరుగు రాష్ట్రాలకు తరలిపోతోందని తెలిపారు. కొన్ని వర్సిటీలు ఇక్కడ ఏర్పాటు చేసినా ఐటీ, జీఎస్టీ రిజిస్ట్రేషన్ వేరే ప్రాంతాల్లో ఉండటం వల్ల ఆదాయం అక్కడకు వెళుతోందన్నారు. ప్రైవేటు యూనివర్సిటీలు ఇంకా పెద్ద ఎత్తున రాష్ట్రానికి రప్పించేందుకు సబ్సిడీపై వారికి భూములు ఇవ్వాలని సూచించారు. మన రాష్ట్రంలో కూడా ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున జాతీయ, అంతర్జాతీయస్థాయి వర్సిటీలను ప్రోత్సహించాలని కోరారు. కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ... కనిగిరిలో ట్రిపుల్ ఐటీ విషయంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, తిరిగి ప్రారంభించాలని కోరారు. ప్రకాశం జిల్లాలో ఆంధ్రకేసరి యూనివర్సిటీని అభివృద్ధి చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బిల్ గేట్స్, బాబు మధ్య మరో భేటీ.. ఈ సారి ఢిల్లీలో..

మొదటి పేజి తరువాయి

ఈ ఇద్దరు ఇప్పటికే జనవరిలో ఓ సారి భేటీ అయిన విషయం తెలిసిందే.. ఏపీలో పెట్టుబడులతోపాటు గేట్స్ ఫౌండేషన్ ద్వారా సేవా కార్యక్రమాల నిర్వహణకు బిల్ గేట్స్ తో చంద్రబాబు చర్చించనున్నారు. మంగళవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లనున్న సీఎం చంద్రబాబు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఇంట్లో ఓ వివాహ వేడుకకు హాజరుకానున్నారు. ఆ తర్వాత కేంద్ర మంత్రి అమిత్ షాతోనూ భేటీ కానున్నారని చెబుతున్నారు. రాజధాని అమరావతి పనుల పునఃప్రారంభానికి ప్రధాని మోదీని ఆహ్వానించే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే సమయంల పలువురు కేంద్ర మంత్రుల అపాయింట్‌మెంట్ కూడా అడిగినట్లు చెబుతున్నారు. రాష్ట్రంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించే అవకాశం ఉందంటున్నారు. ఇక 19వ తేదీన సీఎం చంద్రబాబు మైక్రోసాఫ్ట్ కో-ఫౌండర్ బిల్ గేట్స్ తో సమావేశమవుతారు. దావోస్ లో ఈ ఇద్దరి మధ్య జరిగిన చర్చలకు కొనసాగింపుగా ఢిల్లీలో ఈ భేటీ జరుగుతోందని చెబుతున్నారు. గేట్స్ ఫౌండేషన్ ద్వారా ఏపీలో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో సహకారం ఇవ్వాల్సిందిగా సీఎం చంద్రబాబు దావోస్ లో బిల్ గేట్స్ ను కోరారు. దీనిపై తన టీమ్ తో చర్చించి చెబుతానని అప్పట్లో బిల్ గేట్స్ హామీ ఇచ్చారు. దీంతో తాజా భేటీలో ఈ విషయమై ఓ అవగాహన కుదిరే అవకాశం ఉందంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, బిల్ గేట్స్ మధ్య సుమారు మూడు దశాబ్దాల అనుబంధం ఉంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో చంద్రబాబు తొలిసారి 1999లో బిల్ గేట్స్ తో భేటీ అయ్యారు. అప్పట్లో హైటెక్ సిటీలో మైక్రోసాఫ్ట్ కంపెనీని స్థాపించాలని కోరారు. తొలుత చంద్రబాబుతో సమావేశానికే ఇష్టపడని బిల్ గేట్స్ ఓ 10 నిమిషాలు సమయమిచ్చారు. ఆ తొలి భేటీలో చంద్రబాబు విజనరీ బిల్ గేట్స్ ను ఆకట్టుకోవడంతో హైదరాబాద్ లో మైక్రోసాఫ్ట్ స్థాపనకు అంగీకరించారు. అలా దాదాపు మూడు దశాబ్దాలుగా చంద్రబాబు, బిల్ గేట్స్ మధ్య సంబంధాలు కొనసాగుతున్నాయి. ఇటీవల దావోస్ లో కలిసిన చంద్రబాబుకు తాను రచించిన 'సోర్స్ కోడ్' అనే పుస్తకాన్ని అందజేశారు.

## 23న వనపర్తిలో సిపిఐ 100 సంవత్సరాల ఉత్సవాలు

### అమరచింతలో కరపత్రాలు విడుదల చేసిన సిపిఐ నాయకులు



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఈనెల 23న వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు మండల, పట్టణ కార్యదర్శ్ లు అబ్రహం భాస్కర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం అమరచింత పట్టణంలోని సిపిఐ జండా కట్ట వద్ద బహిరంగ సభకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా అబ్రహం, భాస్కర్ మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిందని ఈ సంవత్సరం డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలలోకి అడుగుపెడుతుందన్నారు. ఈ 100 సంవత్సరాలలో ఉద్యమ పార్టీ గా అవతరించిందన్నారు. సీపీఐ ఈ దేశంలో జరిగిన అనేక పోరాటాల్లో పాల్గొనిందని అన్నారు. దేశ స్వాతంత్రం కొరకు జరిగిన పోరాటంలో ఆనాడే అనేకమందికి ప్రాణాలు త్యాగం చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీకి ఉందన్నారు. స్వాతంత్రం కొరకు పోరాటాలకు పిలుపునిచ్చిన ఎం.ఎన్ రాయ్, ఎస్ సి ఎ డా%శీ%గ్, నలినీ గుప్తా, చౌక ఉస్మాని వంటి మహావీరులందరూ స్వాతంత్రం కోసం జరిగిన పోరాటంలో నిన్న కుట్ర కేసులు ఎదుర్కొన్నారని తెలిపారు. సిపిఐ 100 సంవత్సరాల వేడుకల సందర్భంగా ఈనెల 23న వనపర్తి జిల్లా కేంద్రంలో దాచర్ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో జరిగే బహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు సిపిఐ శ్రేణులు మానవత వాదులు సిపిఐ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రవీందర్ శ్యాంసుందర్ సౌలు ఇజ్రాయిల్ తో పాటు పలువురు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

## కార్మిక కర్షక కష్ట జీవులకు అండ ఎర్రజెండా



రంగారెడ్డి జిల్లా ( జనం రిపోర్టర్ ): కమ్మెట చౌరస్తాలో రెపరెపలాడిన ఎర్రజెండా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కే రామస్వామి భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 వసంతాల సందర్భంగా ఈరోజు కమ్మెట చౌరస్తాలో పార్టీ సీనియర్ నాయకులు సుభాన్ రెడ్డి అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు రామస్వామి హాజరై సిపిఐ జెండాను ఎగరవేశారు %ఈ% సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో భారత కమ్యునిస్టు పార్టీ ఏర్పడి 99వసంతాలు పూర్తి చేసుకున్న ఏకైక పార్టీ ఒక్క సీపీఐ పార్టీ అని భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఎంతోమంది అమరులు అయ్యారని ఎంతోమంది స్వాతంత్రం కోసం ప్రాణ త్యాగాలు చేశారని కార్మికుల కోసం కర్షకుల కోసం ఎన్నో పోరాటాలు చేసిన గొప్ప చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి దక్కుతుందని కొనియాడారు తెలంగాణ తొలి దశ మలిదశలో కూడా పెద్దన్న పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని పేదల కోసం కర్షక కార్మికుల కోసం రైతుల కోసం పోరాడే పార్టీ ఏదైనా ఉంది అంటే భారత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దళితులపై దాడులు రైతులపై దాడులు మహిళలపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని హిందుత్వం పేరుతో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కులాల మధ్య చిచ్చులు పెట్టే ప్రయత్నం చేస్తున్నారని దేశంలో రోజురోజుకు పేదరికం పెరుగుతుందని నిరుద్యోగం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా ఎంకేపల్లి చివరస్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది అని ఒక ప్రకటనలో తెలిపారు కన్వీనర్ గా బానూరు సుభాన్ రెడ్డి ఏఐటియుసి కన్వీనర్ గా డాక్టర్ శౌరీలు మహిళా సంఘం కన్వీనర్ గా అరుణ ఏ న్ కె పల్లి గ్రామ కార్యదర్శిగా బాల్రాజ్ గౌడ్ జంగయ్య పెంటయ్య యాదయ్య కృష్ణ చారి నీ ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి ఎం సత్తిరెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ ఏఐకేఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎండి మక్బూల్ బి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు జే అంజయ్య ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల వెంకటమ్మ యశోద సుగుణమ్మ యాదగిరి యాదయ్య పెంటయ్య బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## బీసీ రిజర్వేషన్
## బిల్లుకు మద్దతు పలికే అవకాశం చారిత్రాత్మకం

### అదృష్టం కలిగించిన నియోజకవర్గ వాసులకు రుణపడి ఉంటా
### బీసీ వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకోవాలి ...
### మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి
### ధన్యవాదాలు తెలిపిన మక్తల్ కాంగ్రెస్ నేతలు



వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ప్రజలు ఎంతో ఆత్రుతతో ఎదురుచూస్తున్న బీసీ రిజర్వేషన్ బిల్లు కు రాష్ట్ర అసెంబ్లీ ఆమోదముద్ర పలకడం, అదే సమయంలో తాను శాసనసభలో ఎమ్మెల్యేగా ఉండి బీసీ రిజర్వేషన్ కు మద్దతు తెలిపే అవకాశం కలగడం అదృష్టమని, ఇలాంటి అవకాశాన్ని తనకు కలిగించిన మక్తల్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా తాను రుణపడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి, అన్ని పార్టీలతో మంతనాలు జరిపి రిజర్వేషన్ బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలిపేలా చొరవ చూపిన మంత్రులు, ఇతర నాయకులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. విద్యా, ఉద్యోగరంగం తో పాటు రాజకీయంగా, ఇతర అన్ని అంశాల్లో బీసీ రిజర్వేషన్ అందుబాటులోకి వస్తే ఎంతో ఉన్నతి చెందుతారని తెలిపారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వంతో బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఆమోదముద్ర వేయించి ఫలాలను అందించేలా కృషి చేయాలని అన్ని పార్టీల నేతలను కోరారు. ఇటు మక్తల్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ ఏ. రవికుమార్ విలేకరుల సమావేశం నిర్వహించి, బీసీ రిజర్వేషన్ బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ ఆమోద ముద్ర వేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. బీసీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... రిజర్వేషన్ బీసీలకు ఎంత అవసరమో వాటి ప్రాముఖ్యతను వివరించారని తెలిపారు. బీసీ రిజర్వేషన్ కోసం ఎమ్మెల్యే గళ మెత్తి అందరికీ ఆదర్శంగా నిలిచారని, అవసరమైతే రిజర్వేషన్ బిల్లు కోసం కేంద్రంతో ఎంతటి పోరాటానికైనా తాను సిద్ధమని అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చెయ్యడానికైనా సిద్ధమని ప్రకటించడం ఆయన చిత్తశుద్ధికి నిరసనమని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కులగణన సర్వేను విజయవంతంగా నిర్వహించి, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేలా బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదముద్ర వేయించారని, దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ప్రభుత్వం ఆదర్శంగా నిలిచిందని అన్నారు. రాష్ట్రంలో బీసీ వర్గాలు అన్ని రంగాల్లో వెనుకబడ్డారని, రిజర్వేషన్ అమల్లోకి వస్తే అన్ని రంగాల్లో అవకాశాలు అందిపుచ్చుకొని మరింతగా అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాసులు, మందుల నరేందర్, శంషుద్దీన్, చిన్న నర్సిములు, కావలి తాయప్ప, గుంతలి శివ కుమార్, కావలి ఆంజనేయులు, వాకిటి శ్యామ్, వాకిటి హనుమంతు, పంచలింగాల నగేష్, కల్లూరి గోవర్ధన్, గుంతల రవి, వాకిటి భాస్కర్, బ్యాగరి సురేష్, శేఖర్ ,నరసింహ, చెన్నయ్య ,శివ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి



ఆత్మకూర్ /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : ఉపాధి కూలీలకు పని ప్రదేశాలలో టెంట్లు మెడికల్ కిట్లు ఇవ్వాలి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజు ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో ఉపాధి హామీ కూయల సమస్యలు తెలుసుకొని వారితో మాట్లాడుతూ గుంటిపల్లి గ్రామంలో ఉపాధి కూలీలకు రోజు కూలి 100.120 మాత్రమే వస్తుందని కూలీల పోరాట ఫలితంగా నిర్ణయించినటువంటి కనీస కూలి 300 రూపాయలు రావడంలేదని పని ప్రదేశాలలో టెంట్లో మెడికల్ కిట్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీని 150 రోజులకు పెంచుతామని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పినటువంటి హామీ అమలు కావడం లేదని కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీకి ప్రతి సంవత్సరం తక్కువ డబ్బులు కేటాయిస్తు ఈ సంవత్సరం కేవలం 86 వేల కోట్లు మాత్రమే కేటాయించిందని దేశం మొత్తం ఉపాధి హామీకి రెండు లక్షల అరవై వేల కోట్లు అవసరమని అన్నారు బిజెపి విధానాలతో ఉపాధి హామీనీ నానాటికి బలహీనపరచాలని ప్రయత్నిస్తుందని ఈ విధానాలు కూలీలుఅంత తిప్పి కొట్టాలని కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 800 ఇవ్వాలని సంవత్సరానికి రూ 200 రోజుల పని దినాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## కష్టపడి కాదు ఇష్టపడి చదవండి :ఎంఈఓ భాస్కర్ సింగ్



అమరచింత /వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే భవిష్యత్తులో ఉన్న స్థానాలకు వెళ్తారని అమరచింత ఎంఈఓ భాస్కర్ సింగ్ అన్నారు. మంగళవారం పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో జరిగిన వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్ సింగ్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు విద్యార్థి జీవితంలో అతి కీలకంగా పనిచేస్తాయని అన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని ఆయనను సూచించారు. అనంతరం విద్యార్థులు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఆదాము ఉపాధ్యాయులు విమల శారద ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు శ్యామ్ కుమార్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికులతో భేటీ అయ్యి, వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్న మనాలి ఠాకూర్....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 18. రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ నేడు గోదావరిఖని లో పరిశుద్ధ కార్మికులతో భేటీ అయ్యి,




వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. పరిశుద్ధ కార్మికుల కృషి సమాజానికి ఎంతో అమూల్యమని కొనియాడారు. ఈ సందర్భంగా కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను మనాలి ఠాకూర్ క్షుణ్ణంగా పరిశీలించారు. వారికి సక్రమ వేతనాలు, ఆరోగ్య భద్రత, పని పరిస్థితుల మెరుగుదల కోసం తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరినట్లుగా తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కార్మికుల హక్కులకు అండగా నిలుస్తుందని, త్వరలోనే ఈ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## తక్కువ జనాభా ...ఎక్కువ సమస్యలు...గ్రామాలను సందర్శించలేని స్థితిలో అధికారులు...!

### సమస్యలు పరిష్కరించలేని స్థితిలో అధికారులు..!



సింగనమల ( జనం రిపోర్టర్ ) : నిధులున్నా నిరుపయోగమేనా...?శింగనమల మండలంలోని గోవిందరాయునిపేట గ్రామంపై అధికారులు వివక్షత ఎందుకు చూపుతున్నారో అర్థం కావడం లేదని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తమ గ్రామానికి తారు రోడ్డు వేయడానికి రహదారి అంతా కంకర తోలి తార వేయకుండా అలాగే వదిలేసారు.ఈమధ్య కాలంలో పలు మీడియాలలో, సోషల్ మీడియాలో అధ్వాన స్థితిలో గోవిందరాయునిపేట రోడ్డు అని వచ్చిన కనీసం అధికారులు పరిశీలించలేని స్థితిలో ఆఫీసులకే పరిమితం అవుతున్నారు.గడిచిన మండల సాధారణ సర్వసభ్య సమావేశంలో గ్రామాల అభివృద్ధికి నిధులున్నాయి ఉపయోగించు కోవాలని ఓ అధికారి



తెలియజేయడం జరిగింది.మరీ మా చిన్న గ్రామంలో అనేక సమస్యలున్న అధికారులు ఎందుకు స్పందించడం లేదని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో దాదాపు 100 కుటుంబాలు నివాసం వుండగా 250మంది జనాభా వున్నారు.గ్రామంలోని వాటర్ ట్యాంకు పాచిపట్టి వుంది.తమ గ్రామంలో డ్రైనేజీ కాలువలు శుభ్రం చేసే పరిస్థితి లేదు. వున్న నాలుగు సందుల రహదారిలో రెండు ముఖ్యమైన బజారులు కనీసం సీసీ రోడ్లకు నోచుకోలేదు.కరెంటు వుంటే కొన్ని ఇండ్లకు నీరు వస్తాయి చిన్న ట్యాంకుకు అసలు



నీరు చేరడం లేదు. ప్రధాన రహదారిన నడవాలంటే నరకం చూడాల్సిన పరిస్థితి ఎర్పడుతుందని పలువురు గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గోవిందరాయనిపేట గ్రామ రహదారి సమస్యను తీర్చాలని అధికారుల దృష్టికి గ్రామస్థులు ఎన్నిమార్లు తీసుకెళ్ళిన ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయిందని గ్రామస్థులు విమర్శిస్తున్నారు.కనీసం అధికారులు తమ గ్రామ గ్రామాన్ని పరిశీలించిన పాపాన పోలేదని పలువురు గ్రామస్థులు విమర్శిస్తున్నారు.

## ప్రతి రైతు కూలీ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే నేను అండగా ఉంటాం....



రామగుండం ( జనం రిపోర్టర్ ) : రామగుండం:మార్చ్ 18. ప్రతి రైతు కూలీ కుటుంబానికి అండగా మీ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్, నేను అండగా ఉంటాం మఖాన్ సేవాసమితి అధ్యక్షురాలు మనాలి ఠాగూర్ తెలిపారు. పాలకుర్తి మండలం పుట్నూర్ గ్రామ మహిళ రైతు కూలీలతో కలసి వరి నాటు వేసి వ్యవసాయం గురించి అడిగి తెలుసుకున్న మక్కన్ సింగ్ సేవ సమితి అధ్యక్షురాలు మనాలి ఠాకూర్.పాలకుర్తి మండలం పుట్నూరు గ్రామంలో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్న తరుణంలో, పాలకుర్తి గ్రామ వ్యవసాయ కూలీలతో కలిసి వరి నాటు వేస్తూ, వ్యవసాయం గురించి వారిని అడిగి తెలుసుకుంటూ , ఈ పంట కాలంలో వరి దిగుబడి అత్యధికంగా వచ్చేలా కష్టపడి వరి దిగుబడి తీసుకుని రావాలని ఆ వ్యవసాయ



రైతులకు సూచనలు చేశారు.ఈ యసంగి పంట లో కూడా రైతులు పండించిన సన్నాలకు బొనస్ ఈ ప్రభుత్వం ఇవ్వనుంది అని తెలిపారు.కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాలకుర్తి మండలం సంబంధించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను మూడోసారిగా మొన్ననే చెక్కులను పంపిణీ జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆరు గ్యారంటీ లను దశల వారిగా అమలు చేయడం జరిగింది అని త్వరలోనే రామగుండం నియోజకవర్గం లోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రారంభిస్తామని తెలిపారు. వచ్చే నాలుగేళ్లలో నియోజకవర్గానికి 14 వేల ప్రభుత్వం మంజూరు చేసే అవకాశం ఉందని ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో భాగంగా అర్హులైన పేదలకు ఇండ్లను, అలాగే వివిధ సంక్షేమ పథకాలను అందచేస్తునట్లు తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు కోసం కానీ బిల్లుల కోసం కానీ దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికి కూడా నయ పైసా ఇవ్వద్దని, రాజ్ ఠాకూర్ ఉన్నారని సూచించారు. లబ్ధిదారులకు పట్ల పూర్తి పారదర్శకంగా అవినీతి లేకుండా ప్రభుత్వ అధికారులను వివరిస్తారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం తిరుపతి, పాలకుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తక్కల పల్లి సర్పంచ్ ముక్కెర శ్రీనివాస్, జయ్యారం మాజీ ఎంపిటిసి రమేష్, గుడ్లూరు గ్రామ శాఖ అధ్యక్షులు తోట ప్రశాంత్ ,నాయకులు శ్రావణ్, శ్రీకాంత్ ,రాజు, అంజి, సాయి, మల్లేష్, మహిళ రైతు కూలీలు తదితరులు ఉన్నారు.

## తాగునీరు మోటర్ పంపు సెట్టు బిగించినా ఎంపీపీ రాధమ్మ



గుడిబండ ( జనం రిపోర్టర్ ) : మండల పరిధిలోని బూదిపల్లి గ్రామంలో ఎంపీపీ ఆధ్వర్యంలో మోటర్ పంపు సెట్ బిగించి పైప్ లైన్ ద్వారా ఇంటింటికి తాగునీరు అందే విధంగా చేయించారు ఈ సందర్భంగా ఎంపీపీ రాధమ్మ మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తుండటంతో తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్త తీసుకుంటుంటామని జమ్మలబండ పంచాయతీలోని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్,జె గొల్లహట్టి, కేడి పాళ్యం,రామాయనహట్టి,బూదిపల్లి,గ్రామాల్లో ఇంతవరకు ఐదు మోటర్ పంపు సెట్టు మోటార్లను బిగించి పైప్ లైన్ చేయించామని తెలిపారు ఆర్ డబ్ల్యూ యు ఏఈ హరీష్,సర్పంచ్.నరసమ్మతనయుడుచిక్కరంగ,మండలపల్లి రమేష్,వార్డ్ మెంబర్,లక్ష్మి అశ్వత్ ,వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు ఎంపీపీ రాధమ్మ, ఏఈ హరీష్ వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు

## ఏ.ఐ. ద్వారా విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన....

## పెద్దపల్లి జిల్లాలో 20 పాఠశాలల్లో పైలెట్ ప్రాజెక్టు కింద అమలు...

### రామగుండం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసిన - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష....



రామగుండం: ( జనం రిపోర్టర్ ) : రామగుండం: మార్చి18.సర్కారు బడిలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేథ) ను వినియోగిస్తూ,విద్యార్థులకు సులభతరంగా విద్య బోధన చేసేందుకు చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం మండలం గాంధీ పార్క్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ మీడియం ఎంపిపిఎస్ స్కూల్ , ఇంగ్లీష్ మీడియం లను కలెక్టర్ తనిఖీ చేశారు.ఎ.ఐ విద్యా బోధన కోసం ఆయా పాఠశాలలో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ (ఏ.ఐ) ను వినియోగిస్తూ, విద్యార్థుల ఆకట్టుకునేలా సులభ రీతిలో బోధన ప్రారంభించాలని అన్నారు. విద్యార్థులకు మంచి లెర్నింగ్ ఎక్స్పీరియన్స్ దక్కేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రయోగాత్మకంగా జిల్లా పరిధిలో ప్రాథమిక పాఠశాల విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు ఏ.ఐ సహాయంతో నూతన బోధన పద్ధతులను ప్రవేశపెట్టిందని, మన పెద్దపల్లి జిల్లాలో 20 ప్రభుత్వ పాఠశాలలో ముందస్తుగా పైలెట్ ప్రాజెక్టు కింద ఏ.ఐ. విద్యాబోధనను ప్రారంభిస్తున్నామని అన్నారు.ఏ.ఐ. కోర్సు ప్రతి విద్యార్థికి ప్రత్యేకంగా ఉంటుందని విద్యార్థి సామర్థ్యాన్ని అంచనా వేస్తూ, దానికి అనుగుణంగా బోధన జరిగేలా ఏ.ఐ. కోర్సులు రూపొందించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో 3 నుంచి 5వ. తరగతి చదివే విద్యార్థులకు కనీస అభ్యాస సామర్థ్యాలు పెంచేలా ఎ.ఐ ను వినియోగించడం జరుగుతుందని అన్నారు. పిల్లలు తెలుగు, ఆంగ్లం బాగా చదివి, రాసేలా, గణిత అంశాల్లో పట్టు సాధించేలా చూడడమే ఈ కార్యక్రమం లక్ష్యమని అన్నారు. ప్రతి పాఠశాలలో ఇంటర్నెట్ సదుపాయంతో కంప్యూటర్లను ఏర్పాటు చేస్తారని, వెనుకబడిన విద్యార్థులను బ్యాచ్ గా ఎంపిక చేసి, తెలుగు ఆంగ్లం గణితంలో ఏ.ఐ. ద్వారా తయారు చేసిన పాఠాల బోధిస్తారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ పాఠశాలల్లో ఏఐ పాఠాలు నేర్చుకుంటున్న చిన్నారులతో ముచ్చటించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఏ.ఎం.ఓ డాక్టర్ పిఎం షేక్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక



## వెంకటం పల్లి కెనరా బ్యాంకు భవనము రిన్నోవేషన్ సందర్భంగా ప్రారంభోత్సవ



జనం న్యూస్ :సింగనమల కార్యక్రమానికి తిరుపతి సర్కిల్ ఆఫీస్ జనరల్ మేనేజర్ శ్రీ ఐ పాండురంగ మిత్యంతయ్య మరియు అనంతపురం రీజనల్ ఆఫీసు నుండి రీజనల్ మేనేజర్ శ్రీ లారెన్స్ , అలాగే డి ఎం యాదయ్య , అలాగే వెంకటం పల్లి శాఖ బ్రాంచ్ మేనేజర్ శ్రీ డి రాజేంద్రప్రసాద్ మరియు బ్రాంచ్ సిబ్బంది అసిస్టెంట్ మేనేజర్ సుధీర్ కుమార్



అసిస్టెంట్ మేనేజర్ మాధవి లత, నాగేంద్ర గుప్తా, శ్రీ లక్ష్మీ, గౌసియా బేగం, కే హరినాథ్, నరసింహ మరియు బిజినెస్ కరస్పాండెంట్స్ రామ్మోహన్ రెడ్డి శామీర్ పార్థసారథి మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా కెనరా బ్యాంక్ జిఎం సారు ఖాతాదారులను ఉద్దేశించి ఖాతాదారులందరూ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోగలరని అలాగే చేసుకోవాలని కోరడం జరిగింది కొంతమంది ముఖ్య ఖాతాదారులను సన్మానించడం జరిగింది

## పలు వాడల్లో తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ....

### ఎవరెవరికి ఏ పథకాలు అందుతున్నాయి తెలుసుకుంటూ అందని వారు అధైర్య పడవద్దు అని భరోసా....- మనాలి ఠాకూర్...



రామగుండం:(జనం రిపోర్టర్):రామగుండం:మార్చ్ 18. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు, మంగళవారం ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీలో పలు వాడల్లో తిరుగుతూ, ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు విషయంలో తెలుసుకుంటూ, ఆరు గ్యారెంటీ ల విషయంలో ఎవరెవరికి ఏ పథకాలు అందుతున్నాయి,ఏ పథకాలు రావడం లేదో తెలుసుకుంటూ ఎవరు కూడా అధైర్య పడవద్దు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా మీ అందరూ ఆశీర్వదించి,



రామగుండం శాసనసభ్యులుగా గెలిపించుకున్న ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ దృష్టికి తీసుకువెళ్లి ప్రతి ఒక్కరి సమస్యలు పరిష్కరించే విధంగా అడుగులు ముందుకు ఇస్తామని చెప్పారు.ఎన్ టి పి సి పట్టణంలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరుతూ, జరిగే అభివృద్ధి కార్యక్రమాలు చెప్పిన మాట ప్రకారం,ఇచ్చిన మాట ప్రకారం చేసుకుంటూ ముందుకు వెళ్లే మీ అందరి నాయకుడు రాజ్ ఠాకూర్ కి మీ అందరి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని, ఉన్నత స్థాయికి రామగుండం నియోజవర్గం చేరుకునే విధంగా అభివృద్ధిలో నడిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎన్టిపిసి మహిళా పట్టణ అధ్యక్షురాలు పద్మ, అదే విధంగా వివిధ విభాగాల నాయకురాలు, తదితరులు ఉన్నారు.

## అమరచింత వాసి .రాకేష్ ను అభినందించిన వైస్ ఛాన్స్ లర్



అమరచింత/ వనపర్తి జిల్లా ప్రతినిధి/(జనం రిపోర్టర్):తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన జూనియర్ లెక్చరర్ పరీక్షలో పాలమూరు విశ్వవిద్యాలయం పీజీ సెంటర్ గద్వాలలో ఎం ఎ తెలుగు(2017-2019) పూర్తి చేసుకుని ఎస్ రాకేష్ రాష్ట్రస్థాయిలో రాకేశ్ ను ప్రొఫెసర్ప్రొఫెసర్ జి ఎన్ . శ్రీనివాస్ అభినందించారు. తన ప్రతిభ ఓపెన్ లో ఉద్యోగం సాధించారు.ప్రభుత్వ జూనియర్ కళాశాల బాయ్స్ ,మహబూబ్ నగర్ లో పోస్టింగ్ అందుకున్నారు. .రాకేష్ ప్రస్తుతం తెలుగు శాఖ పాలమూరు విశ్వవిద్యాలయం లో డాక్టర్ మార్క్ పొలోనియస్ పర్యవేక్షణలో పీహెచ్ డీ చేస్తున్నారు. పాలమూరు విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప ,తెలుగు శాఖ అధ్యక్షులు డా.సంధ్యారాణి మరియు కొల్లాపూర్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ డా. మార్క్ పొలోనియస్ ,అధ్యాపకులు, విద్యార్థిని ,విద్యార్థులు రాకేష్ ను అభినందించారు.

## అమరచింత మున్సిపాలిటీలోని. 5వ వార్డులోని సమస్యలు పరిష్కరించాలి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్):సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం కాలనీలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకునేందుకు సర్వే నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల నాయకులు %జూ%.అజయ్ మాట్లాడుతూ. మాజీ ఎంపీ విఠల్ రావు శంకుస్థాపన చేసినటువంటి ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం అసంపూర్తిగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు 40 సంవత్సరాల క్రితం కరెంటు పాత వైర్లు ఉండడంతో షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. మాల వీధి నుండి ఎస్సీ కాలనీస్కూల్ మీదుగా ఆటో రాములు ఇంటి వరకు సిసి రోడ్డు వేయాలని. 1982లో కాలనీలో నిర్మించినటువంటి ఇందిరమ్మ ఇండ్లకు హౌసింగ్ అధికారులు రెండు లక్షల రూపాయల వరకు ఉన్నటువంటి.మాడుగే జు.రుణాలు కట్టాలని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆ నోటీసులను వెంటనే రద్దుచేసి. దళితులకు రుణ విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు. పార్క్ లో చెట్లు నాటి వాకింగ్ ట్రాక్ ను ఏర్పాటు చేయాలని కోరారు. అసంపూర్తిగా ఉన్న సమీకృత మార్కెట్ను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బుచ్చన్న భక్తరాజు రవి అరుణ్ విజయ్ నిశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం మెరుగుదల డ్రైనేజీల పూడికతీత పనులు

### కమిషనర్ జి.రఘునాథరెడ్డి






బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్): బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వార్డుల నందు ఈరోజు ఉదయం నుండి మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి పర్యటించారు. పారిశుద్ధ్యం మెరుగుదలకు తీసుకోవాల్సిన చర్యలను గురించి శానిటరీ ఇన్స్పెక్టర్లతో చర్చించారు. వార్డుల నందు డ్రైనేజీల పూడికతీత పనులకు ప్రత్యేకంగా నియమించిన సిబ్బందికి కొన్ని సూచనలు చేశారు. రైలుపేట,దైతావారి వీధి, పిల్లలమర్రి వారి వీధి నందు డ్రైనేజీ పూడిక తీత పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సూర్యలంక రోడ్డులోని అన్న క్యాంటీన్ ను పరిశీలించారు. రాజీవ్ గాంధీ కాలనీ నందు వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్సలయమును పరిశీలించారు. వీధి కుక్కల స్టెరిలైజేషన్ కు సంబంధించి స్నే యానిమల్ వెల్ఫేర్ సొసైటీ వారికి కొన్ని సూచనలు చేసారు. అనంతరం జమ్ములపాలెం రోడ్ లోని మునిసిపల్ డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఆయన బయోమైనింగ్ జరుగుతున్న తీరును పరిశీలించారు. వారి వెంట మునిసిపల్ ఇంజనీర్ శ్రీ.కృష్ణా రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసరావు, పురపాలక సంఘ సిబ్బంది ఉన్నారు

## ఆత్మకూరులో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని రాష్ట్ర స్పోర్ట్స్ ఛైర్మన్ కు వినతి



ఆత్మకూరు వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్):ఆత్మకూరు పట్టణంలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేయాలని మంగళవారం రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివసేనారెడ్డి కి మాజీ మక్తల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ యువజన నాయకులు తులసిరాజ్ యాదవ్ విజ్ఞప్తి చేశారు. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సూచన మేరకు స్పోర్ట్స్ చైర్మన్ ను మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించినట్లు తులసి రాజు తెలిపారు. స్పోర్ట్స్ ఛైర్మెన్ శివసేన రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

## బారసోసియేషన్ ఎన్నికలకు 19 నామినేషన్ దాఖలు



రేపల్లె ,(జనం రిపోర్టర్):రేపల్లె న్యాయవాదుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు ఈనెల 26వ తేదీన జరుగుతాయని న్యాయవాదుల సంక్షేమ సంఘం ఎన్నికల అధికారి గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ తెలియజేశారు మంగళవారం ఆయన మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమ సంఘం ఎన్నికలకు 19 మంది నామినేషన్ దాఖలు చేశారని బుధవారం నామినేషన్ల పరిశీలన ఉపసంహరణ కార్యక్రమం నాలుగున్నర గంటల వరకు జరుగుతుందని ఆయన తెలియజేశారు 26వ తేదీ ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని ఓట్ల లెక్కింపు అదే రోజు సాయంత్రం ఐదు గంటల తర్వాత నిర్వహించి ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని తెలియజేశారు నామినేషన్ల గడువు ముగిసిన అనంతరం ఆయన మాట్లాడుతూ అధ్యక్షులుగా ఇద్దరు ఉపాధ్యక్షులుగా ఇద్దరు ప్రధాన కార్యదర్శులుగా ఇద్దరు సహాయ కార్యదర్శులుగా ఇద్దరు లైబ్రరీ కార్యదర్శులుగా ఇద్దరు ట్రెజరర్గా ఇద్దరు స్పోర్ట్స్ జనరల్ సెక్రటరీగా ఇద్దరు లేడీ రిప్రజెంటేటివ్ గా ఇద్దరు మెంబర్స్ గా ముగ్గురు నామినేషన్ దాఖలు చేసినట్లు ఆయన తెలియజేశారు

## ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లే

### "శక్తి మొబైల్ యాప్" గురించి విస్తృత అవగాహన కల్పిస్తున్న శక్తి బృందాలు

### కళాశాలలు, రైల్వే స్టేషన్లు, బస్టాండ్లు, ముఖ్య కూడళ్లను సందర్శిస్తున్న శక్తి బృందాలు

### మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్"జిల్లా ఎస్పీ తుషార్ డూడి



బాపట్ల జిల్లా:-(జనం రిపోర్టర్):మహిళలకు అండగా "శక్తి మొబైల్ యాప్" ఉంటుందని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో ఏర్పాటు చేసిన శక్తి బృందాలు మంగళవారం రైల్వే స్టేషన్ లు, బస్టాండ్ లు, ఇతర ముఖ్యమైన కూడళ్లను, ప్రదేశాలను సందర్శిస్తూ మహిళలకు "శక్తి మొబైల్ యాప్" యొక్క ప్రాముఖ్యత దాని ఆవశ్యకత గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోన్ లలో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో రక్షణగా అండగా మీతో పోలీస్ ఉన్నట్లేనన్నారు. ఆపద సమయాల్లో శక్తి యాప్ లోని ఎస్.ఓ.ఎస్. బటన్ ను ప్రెస్ చేస్తే క్షణాల్లో పోలీసు బృందాలు వారు వున్న ప్రాంతానికి చేరుకొని, రక్షణగా ఉంటాయన్నారు. శక్తి మొబైల్ యాప్ లో అనేక సేవలు నిక్షిప్తమై ఉన్నాయన్నారు. దీని ద్వారా నైట్ షెల్టర్ల వివరాలను, ఫ్యామిలి కౌన్సిలింగు, సేఫ్ ట్రావెల్, సమీపంలోని పోలీసు స్టేషన్ ల ఫోను నంబర్లు, హెల్ప్ లైను నంబర్లు, వాట్సాప్ గవర్నెన్స్ సేవలను పొందవచ్చునన్నారు. మహిళలు ఒంటరిగా ప్రయాణించే సమయంలో యాప్ లోని సేఫ్ ట్రావెల్ ను ఆన్ చేసుకొంటే, వారు సురక్షితంగా గమ్య స్థానంకు చేరుకొనే వరకు వారి ప్రయాణంపై పోలీసు శాఖ నిఘా పెడుతుందన్నారు. ఎవరైనా ఆపదలో ఉంటే తక్షణ రక్షణ కోసం యాప్ లోని ఎస్ఓఎస్ బటన్ ప్రెస్ చేస్తే పోలీస్



బృందాలు వారికి రక్షణగా నిలిచే అవకాశం ఉంటుందన్నారు. ప్రతీ మహిళ, విద్యార్థిని స్వచ్ఛందంగా తమ మొబైల్ ఫోన్ లలో తప్పనిసరిగా శక్తి యాప్ ను నిక్షిప్తం చేసుకోవాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. శక్తి బృందాల ద్వారా జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలను, బస్టాండులు, రైల్వే స్టేషన్లు, ముఖ్యమైన కూడళ్ళు, కళాశాలలు సందర్శించి, మహిళలకు, విద్యార్థినులకు శక్తి మొబైల్ యాప్ గురించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో మొత్తం 5 శక్తి బృందాలు ఉన్నాయన్నారు. ప్రతి బృందానికి ఎస్ఐ నాయకత్వం వహిస్తున్నారన్నారు. మహిళలకు రక్షణగా నిలిచే చట్టాలు, యాప్ పనితీరు పట్ల మహిళలకు అవగాహన కల్పిస్తాయని ఎస్పి తెలిపారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు గాను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సంబరాలు....





రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం :మార్చ్ 18. రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు,మంగళవారం యూత్ కాంగ్రెస్ రామగుండం నియోజవర్గ అధ్యక్షుడు నాజీముద్దీన్ ఆధ్వర్యంలో.. గోదావరిఖని చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ



కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు బొంతల రాజేష్ హాజరు కావడం జరిగింది. యూత్ కాంగ్రెస్ నాయకుడు నాజీముద్దీన్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్ మాట్లాడుతూ...రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఆలోచనతో 6 వేల కోట్ల రూపాయలతో రాష్ట్ర ప్రభుత్వం "రాజీవ్ యువ వికాసం" కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది, స్వయం ఉపాధి కింద అసలైన, అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ పథకం ప్రయోజనం చేకూరాలని స్పష్టం చేశారు. జూన్ 2వ. తేదీన 5 లక్షల మంది లబ్దిదారులను ప్రకటిస్తారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతీ, యువకులకు ఆర్థిక సహాయం అందించడానికి ఉద్దేశించిన 'రాజీవ్ యువ వికాసం' కార్యక్రమాన్ని శాసనసభ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ప్రారంభించారు. నైపుణ్యం ఉండీ ఉద్యోగం లభించని యువతకు ఈ పథకం కింద ప్రాధాన్యత కల్పించాలి, పారదర్శకంగా ఉండాలి అర్హులు, నిజమైన నిరుద్యోగులకు మాత్రమే ప్రయోజనం చేకూరాలి.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు ఉద్దేశించి అర్హులైన యువతీ, యువకులను ఎంపిక చేయడానికి ప్రజా ప్రతినిధులు మండలాల వారిగా సమావేశాలు నిర్వహిస్తారు. ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 4 నుంచి 5 వేల మందికి ఉపాధి కల్పించవచ్చు.ఈ పథకం ద్వారా అర్హత ఉన్న వారికి 50 వేల నుంచి 4 లక్షల వరకు సహాయం అందించవచ్చు. ఈ అవకాశాన్ని రామగుండం నియోజకవర్గ యువత సద్వినియోగం చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ తరపున కోరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ తిప్పరపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కార్పొరేషన్ అధ్యక్షుడు కౌటం సతీష్, టౌన్ ప్రెసిడెంట్ శివ, దిటి బాలరాజ్ కుమార్, ముస్తఫా, నాయిని ఓదెలు, గట్ల రమేష్,కొప్పుల శంకర్, బొమ్మక రాజేష్, చుకల శ్రీనివాస్, దాసరి సాంబమూర్తి, ధూళికట్ల సతీష్, కాజా నజీముద్దిన, సింహాచలం, కొమ్ము వేణు, దొంత శ్రీనివాస్, సన్నీ భాయ్, చొప్పరి శ్రీనివాస్, దొంతుల కిరణ్, బుర్ల శ్రీనివాస్, అల్లి శంకర్, అశోక్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్ట భద్రత కల్పించండి



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు షెడ్యూల్ కులాల వర్గీకరణ చేపట్టాలని గత పది రోజుల నుండి జరుగుతున్న నిరసన దీక్షలు ఈరోజుకు పదో రోజు చేరుకున్న క్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్రత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారుఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రేణు కుంట్ల బిక్షపతి మాదిగ, అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్,ఎమ్మార్పీఎస్ మహిళా మండల అధ్యక్షురాలు వేల్పుల పాపక్క, ఉపాధ్యక్షురాలు వేల్పుల రాధా ఎమ్మార్పీ సీనియర్ నాయకులు మాడుగుల ప్రభాకర్ గడిపే లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ చారిత్రక నిర్ణయం తీసుకుంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....

### దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తోంది...

### అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 18. దేశవ్యాప్తంగా మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రక నిర్ణయం తీసుకుందని, రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అన్నారు.ఈ మేరకు అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ... ఎక్కడలేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పారదర్శకంగా కుల గణన చేపట్టారని అన్నారుఇదే క్రమంలో ఈరోజు అన్ని పార్టీల నిర్ణయం మేరకు అసెంబ్లీలో కులగణనపై క్యాబినెట్ ఒక నిర్ణయం తీసుకున్నామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెనుకబడిన వారికి అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. ఇదే క్రమంలో ఈరోజు దేశం మొత్తం తెలంగాణ వైపు చూస్తుందని రాహుల్ గాంధీ పాదయాత్రలో కులగణనపై ప్రత్యేక నిర్ణయం తీసుకోవడం హర్షనీయమన్నారు. తెలంగాణ ఈరోజు దేశానికి రోల్ మోడల్ గా ఉందన్నారు.కుల గణన విషయంలో అసెంబ్లీ తీసుకున్న నిర్ణయం అన్ని వర్గాలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని ఇదే క్రమంలో దీనిని ఢిల్లీ పెద్దల అంగీకారంతో ముందుకు వెళ్లాలన్నారు.

# బసగళ్ల రాములు గౌడ్ ను వరించిన రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడు పదవి

## సంఘ సిద్ధాంతాలు, పట్టుదలయే మెట్లుగా చేసుకొని



రంగారెడ్డి జిల్లా ప్రతినిధిమార్చి 18 శంకర్పల్లి (జనం రిపోర్టర్) : అంచలంచలుగా ఎదిగిన రాములు గౌడ్‌శంకర్‌పల్లి మండలం శాఖ అధ్యక్షుడు నుండి రాష్ట్ర కౌన్సిల్ పదవి స్థాయికి ఎదిగిన రాములు గౌడ్ చేవెళ్ల నియోజకవర్గం పై మంచి పట్టు ఉన్న నాయకు డురాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యుడిగా శంకర్‌పల్లి మండలం ఎల్వర్తి గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు బసగళ్ల రాములు గౌడ్ నియమితులయ్యారు. ఎల్వర్తి గ్రామ ఎంపీటీసీ సభ్యుడుగా, శంకర్‌పల్లి మండల బిజెపి అధ్యక్షుడిగా రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఆయన అంచలంచలుగా ఎదిగారు.రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడి పదవి పార్టీ అధిష్టానం రాములు గౌడ్ కు బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం మండల కేంద్రంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం నూతనంగా ఎన్నికైన రాములు గౌడ్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాములు గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడుగా నియమించినందుకు గాను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షురాలు లీలావతి బయానంద్ యాదవ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, హరి గౌడ్, ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.

# త్రాగటానికి కూడా నీటి లేక

## చాలా ఇబ్బంది పడుతున్న బూర్గువై తండా ప్రజలుప్రజలు



ఎటపాక (జనం రిపోర్టర్) :అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం ,లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధిలో బురుగువాయి తండ గ్రామంలో గత సంవత్సర కాలం నుంచి త్రాగు నీరు లేక ఇబ్బంది పడుతున్న గిరిజనులు అయ్యా హైవే రోడ్డు మరమత్తులు కారణంగా మా గ్రామానికి వచ్చే రెండు మొటర్ పైపు లైన్ లు కట్ చేసి ఉన్నారు నేటి వరుకు గ్రామంలో ఉన్న మంచి నీటి సమస్యను పంచాయతీ వారిని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గారిని ప్రస్తావించిన విన్నవించినా కూడా వారు సమస్యను పట్టించుకోవడం లేదు ఇక నైనా మంచి నీటి సమస్యను రెండు పైపు లైన్ లు మరమ్మతులు వేయించి సమస్యను పరిష్కారం చేస్తారు అని బూరుగువాయి గ్రామస్తులము కోరుతున్నాము ఇకనైనా ఇట్టి సమస్యను తక్షణమే స్పందించని ఎడల రేపు ఇట్టి విషయం మీద ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి నీకలుస్తాము అలాగే ఆందోళన చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నాము అని తెలియచేస్తున్నము గతంలో పంచాయతీ ద్వారా వచ్చిన చేతి పంపులను పడాయి పోయి ఉన్న వాటిని గ్రస్తులము కలిసి సొంత డబ్బులతో మోటార్ వేయించి వాడుకుంటున్నాము ఎండ కాలం వేడి తీవ్రత పెరిగింది కావున వాటి నుంచి కూడా నీరు రావడం లేదు నీరు లేక చాలా అవస్తలు పడుతున్నాము అయ్యా మా ఆవేదనను పట్టించు కుంటారు అని అందరికీ తెలియచేస్తున్నాము..

# 2వ.డివిజన్ ఇందిరమ్మ కాలనిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు నిర్మించాలి...

## సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి...





రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 18. ఎన్టిపిసి జ్యోతి నగర్ 2వ. డివిజన్ ఇందిరమ్మ కాలనిలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్లు నిర్మించాలని సిపిఎం పార్టీ రెండో డివిజన్ శాఖ ఆధ్వర్యంలో.. మంగళవారం రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో స్థానిక సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. స్థానిక ప్రజలు సిపిఎం పార్టీ బృందానికి సమస్యలు విన్నవించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ డివిజన్ కార్యదర్శి గిట్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... దాదాపు 15 సంవత్సరాలుగా ప్రజలు మౌలిక వసతులు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లేని కారణంగా ఇండ్ల నుండి వెలువడే డ్రైనేజీ నీరు రోడ్ల పైననే నిల్వ ఉంటుంది.అనేక మార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్లు మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. కొన్ని ఏరియాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వేసి రోడ్డు వేయలేదు, రోడ్డు వేసి డ్రైనేజీ వేయలేదు ఇందిరమ్మ కాలనీలో కొన్ని లైన్లలో రోడ్లు వేసినప్పటికి అది మొత్తంగా 30% శాతం కు మించలేదు, ఇంకా 70% శాతం రోడ్లు డ్రైనేజీ పూర్తి చేయవలసి ఉంది. సోషల్ మీడియాలో రెండో డివిజన్ మొత్తం అభివృద్ధి అయినట్టు చూపిస్తున్నారు. కానీ వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయి స్థానిక ప్రజలు అంతర్గత రోడ్లు డ్రైనేజీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మిషన్ భగీరథ పైప్లైన్ ఈమధ్యలే వేసినప్పటికీ ఈరోజు వరకు తాగునీరు అందించడం లేదు, ఇప్పటికైనా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు వార్డులను సందర్శించి, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల ఇక్కడ ప్రజలను కదిలించి సమస్యల పరిష్కారానికి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ ముందు ధర్నా చేస్తామని అన్నారు. ఈ సర్వే కార్యక్రమంలో ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ కార్య దర్శి ఎం రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు ఎన్ బిక్షపతి, నాయకులు టి రవీందర్, అక్కపాక శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# డిజిలి అయిపోయి ఆగిపోయిన ఆర్టీసీ బస్సులు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:మర్చి 18(జనం రిపోర్టర్) :వికారాబాద్ జిల్లా కేంద్రంలో ఈ సంఘటన జరగడం సోంచనీయంబస్సులపై ఆర్టీసీ అధికారుల పర్యవేక్షణ కరువువికారాబాద్ జిల్లా కేంద్రంలో డిజిల్ లేక బస్సులు ఆగిపోయిన సంఘటన జిల్లా కేంద్రంలో చోటు చేసుకోవడం సోంచనీయమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. ప్రయాణికులు తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ నుండి పరిగి వెళ్లే రూట్ బస్సులలో కలెక్టర్ కార్యాలయ సమీపంలో బస్సులు డీజిల్ లేక ఆగిపోయాయని పేర్కొన్నారు. ఆర్టీసీ అధికారుల వికారాబాద్ కేంద్రంలోనే ఉన్న కానీ బస్సులలో డీజిల్ అయిపోవడం విడ్డూరకరమని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు. డీజిల్ అయిపోవటముతో బస్సు డ్రైవర్ వేరే బస్సులో వెళ్లండి అని చెప్పడం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు. ఆర్టీసీ బస్సులు ఆర్టీసీ డిపో నుండి బయలుదేరేటప్పుడు సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకుండా ఈ విధంగా బయటికి బస్సులను పంపియడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులో కనీసం డీజిల్ కూడా చూసుకోకుండా బస్సులు నడిపిస్తున్నారంటే ఆర్టీసీ అధికారుల పనితీరు ఎలా ఉందో దీన్ని బట్టి చూస్తేనే అర్థమవుతుందని ప్రయాణికులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ సిబ్బందిపై సంబంధిత అధికారులు పర్యవేక్షించి ఇలాంటి సంఘటనలు ఒప్పునారావృతం కాకుండా చూడాలని ప్రయాణికులు కోరారు.

# పంచాయతీ కార్యదర్శుల జేసీసీ జిల్లా చైర్మన్ కిషన్ రెడ్డి..!"



వికారాబాద్ జిల్లా ప్రతినిధి:(జనం రిపోర్టర్) :పంచాయతీ కార్యదర్శుల జేఏసీ జిల్లా చైర్మన్ గా నవాబ్ పెట్ మండలం యావపూర్ పంచాయతీ కార్యదర్శి కిషన్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఉన్న రవీంద్ర మండపంలో పంచాయతీ కార్యదర్శుల జేఏసీ చైర్మన్ ఎన్నిక జరిగింది.ఈ ఎన్నిక వాడివేడిగా జరిగాయి.జిల్లా చైర్మన్ గా కిషన్ రెడ్డిని పంచాయతీ కార్యదర్శులు ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్ కిషన్ రెడ్డి మాట్లాడుతూ... పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల సమస్యలు అధికారుల దృష్టికీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. ఏ పంచాయతీ కార్యదర్శికి కష్టం వచ్చిన వారి వెంట తాము ఉంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ప్రసన్న కుమార్,రాములు, రాజు తదితరులు ఉన్నారు.

# ఈనెల 19 నుండి ప్రత్యేక ఆధార్ క్యాంపులు కమిషనర్.



పొన్నూరు (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా పొన్నూరు పురపాలక సంఘం పరిధిలో ఈనెల 19 నుండి 22 వరకు, 25 నుండి 28 వరకు కేటాయించిన సచివాలయాలలో ప్రత్యేక ఆధార్ క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని పొన్నూరు మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు .ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆధార్ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు. ప్రజలు ప్రత్యేక ఆధార్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి



(జనం రిపోర్టర్) :బీసీ కుల గణన చేపట్టి దాని ఆధారంగా అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన బీసీలకు స్థానిక సంస్థల్లో,విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కొరకు రెండు బిల్లులు ప్రవేశ పెట్టి పాస్ చేయించడం జరిగింది.ఈ సందర్భంగా బీసీ సమాజం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,బీసీ శాఖ పొన్నం ప్రభాకర్ కి,చొప్పదండి శాసనసభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం కి తెలంగాణ ప్రభుత్వ మంత్రులు ఎమ్మెల్యేలు అందరికీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ పట్టిన అధ్యక్షులు తిరుపతి గౌడ్ మాట్లాడుతూ....ఈ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి అక్కడ నెగ్గేల మన రాష్ట్ర కేంద్ర మంత్రులు చొరువ తీసుకోవాలని కోరడం జరిగింది.బీసీ రిజర్వేషన్ తో రాజకీయంలో విద్యా ఉద్యోగంలో బీసీలకు తగిన అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.

# అస్మిత ఖేలో ఇండియా తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటిన విజ్ఞాన్స్ విద్యార్థులు



పొన్నూరు (జనం రిపోర్టర్) :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీకు చెందిన విద్యార్థులు అస్మిత ఖేలో ఇండియా తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటారని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్, స్పోర్ట్స్, ఖేలో ఇండియా సమర్పణలో తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండ్ ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో తెనాలిలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన అస్మిత ఖేలో ఇండియా %-% తైక్వాండో సిటీ లీగ్‌లో తమ వర్సిటీకు చెందిన విద్యార్థులు 11 పతకాలను కైవసం చేసుకున్నారని వెల్లడించారు. ఇందులో 1 బంగారు పతకం, 5 రజత పతకాలు, 5 కాంస్య పతకాలు ఉన్నాయని తెలిపారు. 62 కేజీల విభాగంలో అషాంటే ( మెకానికల్, మొదటి సంవత్సరం) అనే విద్యార్థిని బంగారు పతకం సాధించిందని వెల్లడించారు. 67 కేజీల విభాగంలో ఎండీ.కరిష్మా ( సీఎస్‌ఈ, రెండో సంవత్సరం), 62 కేజీల విభాగంలో పీ.వెంకట కామ్య (సీఎస్‌ఈ, మూడో సంవత్సరం), 57 కేజీల విభాగంలో ఎన్.యగ్నస్ ( బీఫార్మసీ, రెండో సంవత్సరం), 73 కేజీల విభాగంలో కళాజోత్స్న ( సీఎస్‌ఈ, రెండో సంవత్సరం), 53 కేజీల విభాగంలో టీ.భవ్యశ్రీ ( సీఎస్‌ఈ, మొదటి సంవత్సరం) అనే విద్యార్థులు రజత పతకాలతో సత్తాచాటారని పేర్కొన్నారు. 53 కేజీల విభాగంలో కే.సాయి వర్షిణి ( సీఎస్‌ఈ డేటా సైన్స్, మొదటి సంవత్సరం), 67 కేజీల విభాగంలో ఎల్.తేజస్విణి (సీఎస్‌ఈ ఏఐఎంఎల్, రెండో సంవత్సరం), 46 కేజీల విభాగంలో పీ.వీణా మాధురి ( బయోటెక్నాలజీ, మూడో సంవత్సరం), 57 కేజీల విభాగంలో వీ.నిఖిల (బయోటెక్నాలజీ, రెండో సంవత్సరం), 67 కేజీల విభాగంలో సీ.పద్మిణి ( బయోటెక్నాలజీ, మొదటి సంవత్సరం) అనే విద్యార్థులు కాంస్య పతకాలు సాధించారని తెలియజేసారు. అస్మిత ఖేలో ఇండియా తైక్వాండో సిటీ లీగ్‌లో సత్తాచాటిన విద్యార్థులను వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, ఫిజికల్ డైరక్టర్లు, విద్యార్థులు అభినందించారు.

# చంద్రబాబు నాయుడు సీఎం అయ్యాక క్రీడలకు ప్రోత్సాహం పెరిగింది

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు.

## విజయవాడ మున్సిపల్ స్టేడియంలో మూడ్రోజులపాటు క్రీడా పోటీలు.

## క్రీడా పోటీలు ప్రారంభించిన సభాపతి అయ్యన్న,ఉపసభాపతి రఘురామ రాజు

## ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,(జనం రిపోర్టర్) : మంగళవారం నాడు విజయవాడ మున్సిపల్ స్టేడియం నందు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సభ్యులకు జరుగుతున్న క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్, క్యారమ్స్, త్రోబాల్, టెన్నిస్, టెన్నికాయిట్, పరుగుపందెం పోటీలలో పాల్గొన్న ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ 173 మంది ఎమ్మెల్యేలు పేర్లు నమోదు చేసుకున్నారు.ఎమ్మెల్సీలు - క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు దూరంగా ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలు.క్రీడా పోటీల్లో పాల్గొంటున్న ప్రతి సభ్యుడికి, సభ్యురాలికి కృతజ్ఞతలు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.

# పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పకడ్బందిగా ఏర్పాట్లు చేయాలనీ,

## ఎట్టి పరిస్థితుల్లో కూడా పరీక్షా కేంద్రంలోనికి సెల్ ఫోను అనుమతించకూడదని

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి :(జనం రిపోర్టర్) : వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంగళవారము క్యాంపు కార్యాలయం నుండి జిల్లాలోని తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు, 10వ తరగతి పరీక్షా కేంద్రాలచీఫ్ సూపర్డెంట్ లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లైయింగ్ స్క్వార్డ్ ,పోలీస్ స్టేషన్ కస్టోడియన్ లకు వీడియో కాన్ఫరెన్సు ద్వార సూచనలు చేశారు. ఈ సంవత్సరం జిల్లా నుండి బాలురు 6450 మరియు బాలికలు 6453 మొత్తం 12903 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలను రాస్తున్నారని, ఈ పరీక్షల నిర్వహణ జిల్లా వ్యాప్తంగా మొత్తం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు




చేయడమైనదని అన్నారు.ఇట్టి కేంద్రాల నిర్వహణ మరియు పరిశీలన కొరకు 20 మంది ఎమ్మార్వోలు, 20 మంది ఎంపీడీవోలు, 20 మంది ఎంఈఓ లు, 69 మంది చీఫ్ సూపర్డెంట్, 69 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, 8 మంది పోలీస్ స్టేషన్ కస్టోడియన్స్, 13 మంది రూట్ ఆఫీసర్స్, 69 మంది సెట్టింగ్స్ స్విట్స్, 10 మంది ఫ్లైయింగ్ స్పాట్స్, 732 మంది ఇన్విజిలేటర్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి విద్యార్థి పరీక్ష రోజు కంటే ముందే తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందుగానే తెలుసుకొని ఉండాలని,ప్రతిరోజు విద్యార్థులు పరీక్ష కేంద్రంకి ఉదయం ఒక గంట ముందుగానే చేరుకోవాలని తెలిపారు.పరీక్ష ఉదయం 9:30 నిమిషాలకు ప్రారంభం అవుతుంది. కావున ఆలస్యంగా వచ్చిన విద్యార్థులకు ఐదు నిమిషాలు సమయం ఇవ్వబడుతుంది అనగా 9:35 వరకు విద్యార్థులకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతిస్తారు. ఆ తరువాత వచ్చిన విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం ఉండదన్నారు.పరీక్షా కేంద్రంలోనికి ప్రవేశించి ఏ వ్యక్తి దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలు లేదన్నారు. ఏఎన్ఎం ల దగ్గర కూడా మొబైల్ ఫోన్ ఉండడానికి వీలులేదు.పరీక్షా కేంద్రం లోనికి ప్రవేశించి వ్యక్తులు అనగా పరీక్ష కేంద్రం సిబ్బంది మరియు స్క్వాడ్స్ తప్ప వేరే ఎవరు ప్రవేశించరాదని ,ప్రతి విద్యార్థిని తప్పకుండా క్షుణ్ణంగా పరీక్షించిన తర్వాత ఎలాంటి మెటీరియల్స్ లేదని నిర్ధారించుకొని కేంద్రంలోనికి అనుమతించాలని తెలిపారు.ముఖ్యంగా బాలురకు మరియు బాలికలకు ప్రత్యేకంగా తనిఖీ చేసే ఉపాధ్యాయులను టీములుగా ఏర్పాటు చేయాలి. నిర్ధారిత సమయానికి కంటే ముందే సిబ్బంది పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ప్రశ్నాపత్రాన్ని నిర్దేశించిన సమయానికి స్వయంగా సిఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ప్రతి రూమ్కు తీసుకొని వెళ్లాలి. పరీక్షకు హాజరు కానటువంటి విద్యార్థుల ప్రశ్నాపత్రాలను వెంటనే తీసుకొని వాటిని భద్రంగా దాచి ఉంచాలన్నారు. ఇతరులను ఎవ్వడిని పరీక్ష కేంద్రం లోనికి అనుమతించరాదని అన్నారు.కాంపౌండ్ వాల్ సరిగా లేని పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సిబ్బందిని అదనంగా నియమించుకోవాలి. సి ఎస్ మరియు డి వో లు ఇన్విజిలేటర్స్ కు పరీక్ష రోజుకు ముందు రోజు కచ్చితంగా సమావేశాన్ని నిర్వహించి స్పష్టమైన, ఖచ్చితమైన ఆదేశాలను ఇవ్వాలి.ప్రతి పరీక్ష కేంద్రం లో కచ్చితంగా మంచినీటి సౌకర్యం, విద్యుత్ సరఫరా ,లైటింగ్, ఫ్యాన్స్ ఉండేవిధంగా పరీక్ష కంటే ముందు రోజే ఏర్పాట్లు చేసుకోవాలన్నారుపరీక్షలు ప్రారంభమైన తేదీ 21.03.2025 నుండి పరీక్షలు ముగిసే వరకు 03.04.2025 పదవ తరగతి పరీక్షలకు నియమించబడిన సిబ్బంది ఎవరు కూడా ఎలాంటి సెలవులు వాడుకోకూడదన్నారు. పరీక్ష కేంద్రంలోనికి మధ్యాహ్న భోజన కార్మికులు గాని ఒకే కాంపౌండ్లు ఉన్నటువంటి ఇతర పాఠశాలల విద్యార్థులు గాని సిబ్బంది గాని పరీక్ష ప్రారంభం నుండి పరీక్ష ముగిసే వరకు ఎట్టి పరిస్థితుల్లో అనుమతించబడరు. సూచనలను కచ్చితంగా పాటించాలి ఏ విధమైన పొరపాటు జరిగిన కఠినమైన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్సు లో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, స్తానిక సమస్తలు అదనపు కలెక్టర్ సుదీర్, జిల్లా విద్యాధికారి రేణుకా దేవి మండలాల తాసిల్దార్లు, ఎంపీడీవోలు ఎంఈఓ లు, టీఎస్ మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ లు తదితరులు పాల్గొన్నారు.10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన ఎలాంటి సందేహాలు ఉన్న జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి కంట్రోల్ రూమ్ యొక్క ఫోన్ నెంబర్: 08416 235245. కు కాల్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోగలరు.



## ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపి..





పొన్నూరు మార్చి 18 .జనం రిపోర్టర్: గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణంలోని భవిత కేంద్రంలో మంగళవారం ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ క్యాంపు జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.ప్రియదర్శిని పాల్గొని చిన్నారులకు ఫిజియోథెరపీ చేశారు. క్రమం తప్పకుండా ప్రతి మంగళవారం చిన్నారులను భవిత కేంద్రానికి తీసుకురావాలని డాక్టర్ ప్రియదర్శిని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం ఉచితంగా నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ క్యాంపులను ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులు క్రమం తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఇఆర్టి ఉపాధ్యాయురాలు బి .విజయ కుమారి ,సిబ్బంది , తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఏపీ అసెంబ్లీ ఆవరణలో ఆకట్టుకున్న ఫొటో సెషన్



జనం రిపోర్టర్, అమరావతి, మార్చి 18 : ఏపీ అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఫొటో సెషన్ నిర్వహించారు. మొదటి వరుసలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, స్పీకర్



అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, మంత్రులు పాల్గొన్నారు. సీనియారిటీ ప్రకారం ఎమ్మెల్యేలు 2, 3, 4 వరుసల్లో కూర్చున్నారు. అనంతరం ఎమ్మెల్సీల ఫొటో సెషన్ జరిగింది.

## కార్యకర్తల సంక్షేమమే తెలుగుదేశం పార్టీ ధ్యేయం.
## సభ్యత్వం తీసుకున్న కోటి మందికి రూ.5లక్షల ప్రమాద బీమా.
## ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



జనం రిపోర్టర్,ఎన్టీఆర్ జిల్లా,నందిగామ, మార్చి 18 : నందిగామ పట్టణం కాకాని నగర్ నందు ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం నాడు వారి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులను కూటమి నేతలతో కలిసి పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో ఏ పార్టీకి లేని కార్యకర్తల బలం తెలుగుదేశానికి ఉంది. కార్యకర్తల సంక్షేమానికి టీడీపీ ఎప్పుడూ పెద్దపీట వేస్తుంది. కార్యకర్తల సంక్షేమ నిధి సమన్వయకర్తగా నారా లోకేష్ బాధ్యతలు చేపట్టాక వారికి విద్య, ఉద్యోగ, వైద్య సహాయం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టారు. కార్యకర్తలు ఏదైనా ప్రమాదంలో మరణించినప్పుడు ఆదుకోవడానికి సభ్యత్వ నమోదు ఉపయుక్తంగా ఉంటుంది. కుటుంబ సాధికారక సారథులను నియమించుకునే ప్రక్రియ వేగవంతం చేయాలి.

## అసంఘటిత కార్మికుల పెన్షన్ పెంపుల కై భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వేణుకు వినతిపత్రం సమర్పణ....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 18. భారతీయ మజ్దూర్ సంఘ్ ఆధ్వర్యంలో...అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఫిబ్రవరి 9వ. తేదీ నుండి 12వ. తేదీ వరకు జరిగిన 158వ. అఖిల భారతీయ కార్యవర్గ సమావేశంలో భారత ప్రభుత్వం సమర్పించిన ఆదాయ బడ్జెట్ పన్నును బి ఎం ఎస్ సమర్పించింది. ఈ బడ్జెట్లో ఆదాయ పన్ను పరిమితిని పెంచడం ద్వారా ఉద్యోగులకు ఉపశమనం లభించింది. కానీ జనవరిలో జరిగిన ప్రీ బడ్జెట్ సమావేశంలో ఆర్థిక మంత్రి కి భారతీయ మజ్దూర్ సంఘ్ పలు సూచనలు చేసినప్పటికీ, ఆచించినంత విధంగా పూర్తిగా అమలు చేయలేకపోయారు. ప్రస్తుత బడ్జెట్లో 75 లక్షల మందికి పైగా ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ 95కు ఎలాంటి ఉపశమనం లభించలేదు. ఈ సాంకేతిక యుగంలో వెయ్యి రూపాయలతో జీవించడం కష్టతరమైతున్నందున, పెన్షనర్లు తీవ్ర నిరాశలో ఉన్నారని వర్కింగ్ కమిటీ భావిస్తున్నది. అంగన్వాడి, ఆశ, మధ్యాహ్న భోజన వర్కర్లు, వ్యవసాయ కార్మికులు, మైనింగ్ కార్మికులు, అసంఘటిత కార్మికులు,తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతున్నారు. ఈ క్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ్ పలు డిమాండ్లు చేసింది. భారతీయ మజ్దూర్ సంఘ చేసిన డిమాండ్ :- ఎంప్లాయ్మెంట్ ప్రావిడెంట్ ఫండ్ 95 యొక్క కనీస వెయ్యి రూపాయల పెన్షన్ నుండి 5000 పెన్షన్ వరకు వెంటనే పెంచాలి, చివరి నెల జీవితంలో 50% డి ఎ పెంచాలి, ఈపీఎఫ్ జీత పరిమితిని 15వేల నుండి 30 వేలకు పెంచాలి, ఈఎస్ఐ జీతం పరిమితిని 21,000 నుండి 42,000 కు పెంచాలి, ప్రభుత్వ ఆస్తుల విక్రయాలపై తక్షణమే నిషేధం విధించాలి, భీమా ఆర్థిక రంగంలో 100% విదేశీ పెట్టుబడులను నిషేధించాలి, స్కీం వర్కర్లకు ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతం, సామాజిక భద్రత కల్పించాలి, అసంఘటిత కార్మిక రంగానికి బోర్డులను ఏర్పాటు చేసి వాటికి తగిన నిధులను కేటాయించాలి, ఈ పలు అంశాలపై మంగళవారం అదనపు కలెక్టర్ వేణుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బూర్ల లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కంది శ్రీనివాస్ గౌడ్, సింగరేణికాలరీస్ కార్మిక సంఘ్ సెంట్రల్ సెక్రటరీ మాదాసి రవీందర్, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ అధ్యక్షులు,సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి లు పాల్గొన్నారు.

# నాటుసారా రహిత జిల్లా లక్ష్యంగా కొత్త నవోదయం

### సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను సమాజం నుంచి దూరం చేద్దాం..
### రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలతో విస్తృత అవగాహన కార్యక్రమాలు
### నవోదయం 2.0 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ, (జనం రిపోర్టర్) ::గ్రామాన్ని, మండలాన్ని, జిల్లాను తద్వారా రాష్ట్రాన్ని నాటుసారా రహితంగా మార్చేందుకు, సమష్టి భాగస్వామ్యంతో నాటుసారాను సమాజం నుంచి దూరం చేసే లక్ష్యంతో నవోదయం 2.0 కార్యక్రమాన్ని



ప్రారంభించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.మంగళవారం తిరువూరులో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జరిగిన నవోదయం 2.0 కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. అధికారులతో కలిసి ప్రత్యేక ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో ముఖ్యంగా తిరువూరు డివిజన్‌లో అక్కడక్కడా కొన్ని గ్రామాల్లో నాటుసారా ఆనవాళ్లు కనిపిస్తున్నాయని.. ఈ నేపథ్యంలో సారా తాగితే అధోగతి.. మానితే పురోగతి నినాదంతో నాటుసారాను పూర్తిగా నిర్మూలించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నామన్నారు. మొదటి దశ నవోదయం మంచి ఫలితాలు ఇచ్చిందని.. ఇదే స్ఫూర్తితో పూర్తి నిర్మూలన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం నవోదయం 2.0ను ప్రారంభించినట్లు వివరించారు. గుర్తించిన ప్రతి గ్రామంలోనూ, మండలంలోనూ ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని.. అదేవిధంగా జిల్లాస్థాయి కమిటీ కూడా సేవలందిస్తుందన్నారు. కమిటీల ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. నాటుసారాను ఓ వ్యాపారంగా మార్చుకున్న వారిపై చట్టపర చర్యలు తీసుకోనున్నట్లు స్పష్టం చేశారు. జీవనోపాధి కోసం నాటుసారా కాస్తున్న వారిని గుర్తించి.. వారికి అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు దిశగా నడిపించడం జరుగుతుందని.. వివిధ పథకాల ద్వారా చేయూతనందించనున్నట్లు తెలిపారు. నిరంతర పర్యవేక్షణతో వారిని ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. తిరువూరు డివిజన్‌లో అయిదు గ్రూప్-ఎ గ్రామాలు (నాటుసారా కాయడం, అమ్మడం) ఉన్నాయని, అదేవిధంగా 9 గ్రూప్-బి గ్రామాలు (నాటుసారా తయారీ) ఉన్నాయన్నారు. జిల్లాలో ఎ.కొండూరు, విసన్నపేట, గంపలగూడెం, రెడ్డిగూడెం మండలాల పరిధిలో 26 గ్రామాలను గుర్తించి కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జిల్లాలో ఎక్కడా నాటుసారాను తయారు చేయడం లేదా విక్రయించే కార్యకలాపాలు లేకుండా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, రెవెన్యూ, పోలీస్, పంచాయతీరాజ్ ఇలా వివిధ శాఖల సమన్వయంతో కృషిచేస్తున్నట్లు తెలిపారు. నాటుసారా తాగడం వల్ల శాశ్వత అంధత్వంతో పాటు వివిధ అనారోగ్యాల బారినపడటం జరుగుతుందని.. కిడ్నీ వ్యాధులకు ఈ నాటుసారా కూడా ఒక కారణమని ఈ నేపథ్యంలో ఎక్కడా నాటుసారా ఆనవాళ్లు కనపడకుండా అందరూ సమష్టిగా కృషిచేయాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో భాగంగా కళాజాత ప్రదర్శనలతో పాటు ప్రత్యేక పోస్టర్ల ఆవిష్కరణ జరిగింది.కార్యక్రమంలో తిరువూరు ఆర్డీవో కె.మాధురి, డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ వై.శ్రీనివాసచౌదరి, జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు, డీఆర్డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, వివిధ మండల కమిటీల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.(డీఐపీఆర్వో, ఐ అండ్ పీఆర్, ఎన్టీఆర్ జిల్లా వారి ద్వారా జారీ)

## అనుమతి లేని అక్రమ వెంచర్లపై
## కొరడా ఝళిపించిన మున్సిపల్ కమిషనర్ రమణబాబు




ఎన్టీఆర్ జిల్లా,(జనం రిపోర్టర్) : అనాసాగరం జాతీయ రహదారికి ఆనుకొని అక్రమంగా నిర్మించిన వెంచర్ల కమిషనర్ రమణబాబు పరిశీలించారు.వెంచర్ నిర్మాణం చేసిన రియల్ ఎస్టేట్ నిర్వాహకులకి నోటీసులు అందించారు.అనుమతులు లేకుండా వెంచర్లు నిర్మాణం చేస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు సరిహద్దురాలను తొలగిస్తామంటూ తెలిపారు.అన్ని అనుమతులు ఉన్న వెంచర్లల్లో మాత్రమే స్థలాలు కొనుగోలు చేయాలని పలు సూచనలు చేశారు.

## శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వర్థ్య కిషన్ నాయక్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ (జనం రిపోర్టర్) :శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా వర్థ్య కిషన్ నాయక్ మంగళవారం మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై కిషన్ నాయక్ కు శుభాకాంక్షలు తెలిపారు. కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ రైతులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) : నిరుద్యోగ యువకుల కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువ వికాసం పథకం మొదలు పెట్టిన సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ఆదేశాల మేరకు హసన్ పర్తి బస్టాండ్ సెంటర్ లో ఈరోజు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉపముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క చిత్ర పటాలకు మండల పార్టీ అధ్యక్షుని ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగిందిఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, చైర్మన్లు, వైస్ చైర్మన్ లు, డైరెక్టర్లు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మహిళా నాయకులు,యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు

## బీసీ బిల్లుల ఆమోదం హర్షణీయం



చొప్పదండి,(జనం రిపోర్టర్) :బీసీ లకు స్థానిక సంస్థల్లో,విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులకు ఆమోదం తెలపడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆద్వర్యం లో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ కి,మన అభిమాన నాయకుడు చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం చేసి అనంతరం స్వీట్ల పంపిణీ చేయడం జరిగింది.ఇట్టి కార్య క్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్య గౌడ్,ముద్దం తిరుపతి గౌడ్, వొల్లల కృష్ణ హరి, మునిగల చందు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్ ,తోడేటి దేవిడ్, దుస కైలాసపతి, మావురాపు రాములు, దామెర విద్యాసాగర్ రెడ్డి, మారం శ్రీనివాస్, పెరుమండ్ల రవీందర్, , పెద్ది శ్రీనివాస్,అనుమండ్ల సత్యం,బొడిగే తిరుపతి, చీకట్ల గంగారాజు,యామ తిరుపతి, కనుమల రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలు, మత్తు పదార్థాలు, షీ టీం పై అవగాహన సదస్సు నిర్వహించిన- సీఐ ప్రవీణ్ కుమార్....




రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం: మార్చి 18.పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం కుందన పెల్లి గ్రామం ప్రధాన రహదారి వద్ద సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజలకు, ప్రయాణికులకు రోడ్డు భద్రత ,సైబర్ నేరాలు, షీ టీం పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరు కూడా రోడ్లపై వెళ్లేటప్పుడు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ రూల్స్ ను పాటించాలని బైకులపై వెళ్లేటప్పుడు ,ఫోర్ వీలర్ పై వెళ్లేటప్పుడు కానీ అతివేగంగా వెళ్లకూడదని, రోడ్లు దాటేటప్పుడు చూసుకొని వెళ్లాలని ట్రాఫిక్ రూల్స్ ను పాటించకుండా రోడ్లు దాటేటప్పుడు అతివేగంగా వెళ్లడం వలన ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, దీనిని ప్రయాణికులు ప్రతి ఒక్కరు గ్రహించాలని, సైబర్ నేరాల విషయంలో ఫోన్ల ద్వారా వచ్చే అనౌన్స్ ఫోనులను లిఫ్ట్ చేసినప్పుడు వారికి సంబంధించిన విషయం పై మాట్లాడినప్పుడే వారికి సమాధానం ఇవ్వాలని, లేనిచో వారికి సమాధానం ఇవ్వకూడదని మీకు తెలియని నంబర్ నుండి ఫోన్స్ వచ్చిన మిమ్మల్ని ట్రాక్ చేయడానికి చూసిన, మా టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని, అలాంటప్పుడు మా సాయ సహకారాలు మీకు అందిస్తామని తెలిపారు . అనంతరం మహిళలకు షీ టీం పై అవగాహన సదస్సు నిర్వహిస్తూ మహిళలకు ఎప్పుడైనా ఎలాంటి ఆపద వచ్చినా తక్షణమే మా షీ టీం ను సంప్రదించాలని, అలాంటప్పుడు మామహిళా షీ టీంలు తప్పకుండా మహిళలకు రక్షణ కల్పిస్తారని సీఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ




కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ,అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భోగె వెంకట్, పోలీస్ సిబ్బంది రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

## శంకర్‌పల్లి గర్వించదగ్గ నాయకుడు కాశెట్టి మోహన్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ మార్చి 18 శంకర్‌పల్లి (జనం రిపోర్టర్) :రాజకీయ ప్రస్థానంలో మరో కీలక ఘట్టం చోటు చేసుకుంది. ప్రజా సేవకు అంకితమై, నిరంతరం రైతుల అభివృద్ధికి కృషి చేసే కాశెట్టి మోహన్ తాజాగా శంకర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించారు. మంగళవారం నిర్వహించిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై, కాశెట్టి మోహన్ ను శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాశెట్టి మోహన్ మాట్లాడుతూ, "రైతుల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యము. మార్కెట్లో సదుపాయాలు మెరుగుపరిచేందుకు నేను ఎప్పుడూ ముందుంటాను" అని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, మండల, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొని కాశెట్టి మోహన్ కు అభినందనలు తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా మోహన్ తనదైన శైలిలో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయనున్నారని పలువురు నేతలు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర సామి తీర్థ మహోత్సవం ::



(జనం రిపోర్టర్) :కొత్తవలస, కే, కోటపాడు రోడ్డులో గల శ్రీ గోవిందమాంబ మహాదేవి సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో మంగళవారం శ్రీ వీరబ్రహ్మేంద్ర విశ్వశాంతి కళ్యాణ మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా, కొత్తవలస మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సంఘం వారి ఆధ్వర్యంలో జరిగాయి. ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ విశ్వశాంతి కల్యాణం విజయనగరం



వాస్తవ్యులు లక్కోజు ఓంకార్ ఆచార్య సిద్ధాంతిచే ఉదయం 10:15 నిమిషాలకు స్వాతి నక్షత్రయత వృషభ లగ్న శుభపుష్కరాంశంలో స్వామి వారి కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. కళ్యాణం సందర్భంగా మధ్యాహ్నం భారీ అన్న సమారాధన కార్యక్రమం, పలు సంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో కొత్తవలస మేజరు పంచాయతీ సర్పంచ్ మచ్చ ఎర్రయ్య రామస్వామి, మాజీ ఎంపీపీ గొరపల్లి శివ, టీడీపి సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, లెంక శ్రీను, నక్కరాజు రాము కొత్తవలస మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సేవా సంఘం సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 'యువ వికాసం'కు దరఖాస్తు చేసుకోండి: రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీజ్యోతిభీమ్ భరత్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ మార్చి 18 రంగారెడ్డి రంగారెడ్డి(జనం రిపోర్టర్) :నిరుద్యోగ యువత యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పామెన శ్రీజ్యోతిభీం భరత్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా ప్రభుత్వం సోమవారం నుంచి రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు. ఈ దరఖాస్తులను ఏప్రిల్ 5 వరకు స్వీకరించను న్నట్టు వెల్లడించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువత స్వయం ఉపాధి కోసం రూ. 1 లక్ష నుంచి రూ. 3 లక్షల వరకు రుణాలు అందిస్తుందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

## మామిళ్ళపల్లిలో ఉచిత వైద్య శిబిరం.



పొన్నూరు (జనం రిపోర్టర్) :పొన్నూరు బాలాజీ హాస్పిటల్ డాక్టర్స్ బృందం మంగళవారం మామిళ్లపల్లి గ్రామంలో వాసవి కన్యకా పరమేశ్వరి కళ్యాణమండపం లో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపు లో 150 మంది రోగులను పరీక్షించి ఉచితంగా రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో బాలాజీ హాస్పిటల్ వైద్య బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## సూఫర్ సిక్స్ పథకాలనుతక్షణమే అమలుపరచండి టి.నారాయణస్వామి సీపీఐ నీయోజకవర్గకార్యదర్శి




శింగనమలనమండలము(జనం రిపోర్టర్) : కోరివిపల్లి,చిన్నమట్లగోంది గ్రామజనరల్ బాడీ సమివేశములో సిపిఐ నీయోజకవర్గకార్యదర్శి టి నారాయణస్వామి సిపిఐ మండల కార్యదర్శి చిన్నప్ప యాదవ్, మధు యాదవ్, చేనేత మధు, హాజరు కావడం జరిగిందిఈ మహాసభల సందర్భంగా సిపిఐ నీయోజకవర్గ కార్యదర్శి టి. నారాయణస్వామి జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,కూటమిప్రభుత్వముఆధికారములోకిరాకమునుపుఅనేకమైన వాగ్దానాలను ఇస్తూ మేనిఫెస్టోలో కూడా చాలా హామీలను పెట్టడం జరిగింది వాటిలోసూపర్ సిక్స్ పథకాలైన రైతులకు అన్నదాత సుఖీభవ




20,000,పథకము, ప్రతివిద్యార్థికి సంవత్సరానికి 15000 పథకం, ఉచిత గ్యాస్' సిలిండర్ల పథకము,ప్రతిమహిళకునెలకు 1500రూ" పథకం,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణము,నిరుద్యోగభృతి నెలకు3000రూ"పథకాలు అర్హులందరికీ అందిస్తామనివాటిపైదృష్టిసారించాలి మరియు రైతాంగం కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నది పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయి ఈరోజు పత్తి ధరల పతనం, పప్పు శనగ ధరల పరిస్థితి కూడా అంతే పంటలు సాగు చేసేటప్పుడు రైతులు విత్తనాలు కొనేటప్పుడు మాత్రం రైతులు మాత్రం అధిక రేట్లు పెట్టి కొనాలి అమ్మేటప్పుడు మాత్రం చాలా అధ్వానంగా ధరలు పడిపోతున్నాయి ఈరోజు చూస్తున్నాం ఉద్యాన రైతుల పరిస్థితి అదే విధంగా ఉంది ఖరీఫ్లో రైతుల నష్టపోవడం జరిగింది రబీలో కూడా నీయోజకవర్గ వ్యాప్తంగా అన్ని పంటలు కూడా రైతుల ఆశించే స్థాయిలో దిగుబడి రాక అప్పులపాలై చాలామంది కూడా ఆత్మహత్యలు చేసుకుంటున్నారు వీటిపైన ప్రభుత్వాలు దృష్టి సారించడం లేదు ప్రభుత్వం గిట్టుబాటు ధరకు ఆధారంగా బోనస్ 25%తో ప్రభుత్వమే కొనుగోలు ఉపాధిహమీపథకం దుర్వినియోగమైతున్నది ఇది చాలా దుర్మార్గం ఇంకోపక్క కేంద్ర ప్రభుత్వం ఉఫాధీహమీ నిధులు తగ్గించి ఉపాధి మీ పథకాన్ని నిర్వీర్యం చేసే పనిలో భాగంగా ప్రతి సంవత్సరం బడ్జెట్లో కోతలు పెట్టడం జరుగుతుంది దీన్ని కూడా సిపిఐ గా వ్యతిరేకిస్తున్నాం ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని లేకుంటే ఇంకా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు శ్రీకారం చూడతామని కూటమి ప్రభుత్వానికిహెచ్చరిస్తున్నాము.నూతనకమిటీ చిన్నమట్లగోందికార్యదర్శి,గంగాధర,సహయకార్యదర్శి"వెంకటరాముడుకోరివిపల్లిగ్రామనూతనకమిటీజిశాఖాకార్యధర్శి రామాంజినేయులు,సహయకార్యధర్శి నారాయణస్వామి,నారాయణమ్మను ఎన్నుకోవడముజరిగింది.ఈ కార్యక్రమంలో నారప్ప, ఓబుళపతి ప్రభాకర నాగన్న బయన్న పెద్దక్క కుళ్లాయమ్మ భయమ్మ,సునీత,లక్ష్మిదేవి,సూర్యనారాయణ,లక్ష్మయ్య,పెద్దక్క,కిషోర్ తదితరులుపాల్గోనడమైనది.

## ఏ ఎన్ యు దూరవిద్య కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం



పెదకాకాని(జనం రిపోర్టర్) :ఈనెల 31 తో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగింపు.గుంటూరు లోని ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ 2025 విద్యాసంవత్సరానికి సెమిస్టర్ విధానంలో వివిధ డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ ఇప్పటికే విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ గడువు ఈనెల 31వ తేదీతో ముగుస్తుందని చెప్పారు. న్యూఢిల్లీ, యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్, డెబ్ (డిస్టెన్స్ ఎడ్యుకేషన్ బ్యూరో) అనుమతి కలిగి యూజీ, పీజీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.పీజీ ఆర్ట్స్ 11 కోర్సులు, యూజీ ఆర్ట్స్ 9 కోర్సులు, పీజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, యూజీ కామర్స్ మేనేజ్మెంట్ ప్రోగ్రామ్స్ 3 కోర్సులు, లైబ్రరీ ప్రోగ్రామ్స్ 2 కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు.పీజీ సైన్స్ విభాగంలో ఎమ్మెస్సీ బొటని, జువాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మైక్రో బయాలజీ, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, వుడ్ అండ్ న్యూట్రిషనల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్, ఎమ్మెస్సీ సైకాలజీ, ఎంసీఏ తదితర 11 సైన్స్ కోర్సుల లో ప్రవేశం పొందే అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామన్నారు.కోర్సుల కాలవ్యవధి, విద్యా అర్హతలు, ఫీజులు తదితర వివరాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య కేంద్రం అధికారిక వెబ్సైట్ నుండి, మరియు ఫోన్ నంబర్స్ - 98484 77441, 0863-2346323 సంప్రదించవచ్చుని డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు తెలిపారు

## ఏ ఎన్ యు దూరవిద్య ఎంబీఏ ఎంసీఏ ఉమ్మడి ప్రవేశ పరీక్షా షెడ్యూల్ విడుదల.

పెదకాకాని (జనం రిపోర్టర్) :ఈనెల 23న ప్రవేశ పరీక్షసాధారణ ఫీజు రూ.500 తో అదే రోజు పరీక్ష హాజరుకు వెసులుబాటురాష్ట్రవ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటుఏపీ ఐసెట్ ర్యాంకర్లు నేరుగా ప్రవేశాలు పొందవచ్చు.దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు.ఆచార్య నాగార్జున విద్యాలయం దూరవిద్య కేంద్రం ఆధ్వర్యంలో 2025 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్లమాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులలో ప్రవేశ పరీక్ష షెడ్యూల్ను విడుదల చేసినట్లు దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ మేరకు ప్రవేశ పరీక్ష వివరాలను వివరించారు.ఈనెల 23వ తేదీ ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా 7 పరీక్ష కేంద్రాలలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని చెప్పారు. ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేయని అభ్యర్థులు నేరుగాటెన్త్ క్లాస్, డిగ్రీ ప్రొవిజినల్, మార్కుల జాబితా అభ్యర్థి ఫోటో తోపాటు సాధారణ ఫీజు రూ. 500 చెల్లించి, పరీక్ష జరిగే 23వ తేదీన నేరుగా హాజరు కావచ్చు అన్నారు. సంబంధిత ప్రవేశ పరీక్ష ఫలితాలును ఈనెల 25వ తేదీన సాయంత్రం విడుదల చేస్తామని చెప్పారు.

### ప్రవేశ పరీక్ష కేంద్రాలు:-

సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు), ఆదిత్య డిగ్రీ కాలేజ్ (కాకినాడ), ఎం ఎస్ ఆర్ ఎస్ సిద్ధార్థ డిగ్రీ కాలేజ్ (విశాఖపట్నం), గీతం డిగ్రీ కాలేజ్ (ఒంగోలు), గేట్ డిగ్రీ కాలేజ్ (తిరుపతి), శ్రీ విజయ దుర్గ డిగ్రీ కాలేజ్ (కర్నూలు), శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ (అనంతపూర్) మొత్తం 7 పరీక్ష కేంద్రాల్లో ప్రవేశ పరీక్ష జరుగుతుందన్నారు.

### వారికి ఎంట్రన్స్ మినహాయింపు..

ఏపీ ఐసెట్ 2024లో అర్హత సాధించిన అభ్యర్థులు నేరుగా ఈ కోర్సుల్లో అడ్మిషన్లను పొందవచ్చు. ప్రత్యేకంగా ప్రవేశపరీక్షకు దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు.

### అర్హతలు:

దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు కనీస విద్యార్హతలు కలిగి ఉండాలి. రెండేళ్ల వ్యవధి ఎంబిఏ జనరల్ కోర్సులకు ఏదైనా సబ్జెక్టులో డిగ్రీ కలిగి ఉండాలి. బీసీ, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డిగ్రీలో 45 శాతం, మిగిలిన వారికి 50% ఉత్తీర్ణత శాతం కలిగి ఉండాలని సూచించారు.

ఎంబీఏ జనరల్ లో ఫైనాన్స్,మార్కెటింగ్,హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్, బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ మేనేజ్మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, ట్రావెల్ టూరిజం మేనేజ్మెంట్, బిజినెస్ ఎనాలిటిక్స్, ఇంటర్నేషనల్ బిజినెస్ మేనేజ్మెంట్ మొత్తం 8 స్పెషలైజేషన్స్ ఉన్నాయి. అందులో రెండిటిని మాత్రమే ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.ఎంసిఏ కోర్సులకు పది తర్వాత ఇంటర్, డిగ్రీ లేదా ఇంజనీరింగ్, డిప్లొమా తర్వాత డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఎంసిఏ కోర్సులకు డిగ్రీలో తప్పనిసరిగా మ్యాథ్స్ చదివి ఉండాలి. దూర విద్యలో మ్యాథ్స్ డిగ్రీ చదివిన వారిని కూడా అర్హులుగా గుర్తిస్తారు. డిగ్రీలో మ్యాథ్స్ చదవని విద్యార్థులు ఇంటర్‌లోనైనా మ్యాథ్స్ సబ్జెక్టును చదివి ఉండాలి అని వెల్లడించారు.ఉమ్మడి ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు వర్సిటీ వెబ్సైట్ నుండి హాల్ టికెట్లను, ర్యాంక్ కార్డులు పొందవచ్చు అన్నారు.మరిన్ని వివరాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ దూర విద్య కేంద్రం అధికారిక వెబ్సైట్ నుండి, మరియు ఫోన్ నంబర్స్ - 98484 77441, 0863-2346323 సంప్రదించవచ్చుని డైరెక్టర్ ఆచార్య వెంకటేశ్వర్లు తెలిపారు.

## : రాజవొమ్మంగిలో డ్వాక్రా మహిళలు నిరసన



రాజవొమ్మంగి, మార్చి 18 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల పరిధిలోని తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ గ్రామానికి చెందిన రాజవొమ్మంగి యూనియన్ బ్యాంకు లో 33 డ్వాక్రా సంఘాలకు ఉండగా ఇందులో 15 డ్వాక్రా సంఘాలలో సంఘ సభ్యులు అనుమతులు, ఎటువంటి సమాచారం లేకుండా డ్వాక్రా రుణాలు మంజూరు చేసి బ్యాంకు ఖాతాలో జమ చేసి తిరిగి బ్యాంకు వారే తీసుకున్నారంటూ వట్టిగడ్డ గ్రామానికి చెందిన కావేరి, సంధ్య, వనిత, దివ్య, ప్రియదర్శిని, రమ్య, సాయి తదితర గ్రూపులకు చెందిన సుమారు వందమంది డ్వాక్రా మహిళలు రాజవొమ్మంగి వెలుగు ఆఫీస్ వద్ద ఆందోళన చేపట్టారు. తమకు రుణాలు మంజూరైనట్లు గాని డబ్బులు వేసినట్టుగాని తీసినట్లు గాని ఏటువంటి విషయాలు తెలియదని మాకు తెలియకుండా బ్యాంకులో లావాదేవీలు ఎలా జరిగాయంటూ ఏపిఎం రామాంజనేయులు, ఎంఎంఎస్లను నిలదీయడంతో వెలుగు అధికారులను దీనిపై స్పందించి బుధవారం ఒట్టిగడ్డ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలను తెలుసుకుని చర్యలు చేపడతామని డ్వాక్రా మహిళలకు తెలపడంతో ఆందోళన నిర్మించుకున్నారు.ఈ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మండలంలో తెదేపా బూత్ కమిటీలకు సారథులు నియామకంపై సమావేశం



రాజవొమ్మంగి, మార్చి 18 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండల కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహం ఆవరణలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు ప్రధాన కార్యదర్శి ముప్పన కేశవ్ అధ్యక్షతన పార్టీ కేడర్,కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక స్థానం ఉంటుందని అన్నారు బూత్ కమిటీలకు సారథులు నియమించే ప్రక్రియలో భాగంగా ఈ సమావేశంలో నిర్వహించామన్నారు ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన తెదేపా పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## చింత చెట్టు నుంచి కిందపడి వ్యక్తి మృతి



గుడిబండ (జనం రిపోర్టర్) :మండల పరిధిలోన పూజారిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చంద్రప్ప సోమవారం చింత చెట్టు ఎక్కి చింతపండు పీకుతుండగా అకస్మాత్తుగా కాలుజారి కిందపడి మృతి చెందాడు విషయం తెలుసుకున్న టిడిపి రాష్ట్ర కార్యదర్శి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ మూర్తి చంద్రప్ప మృతదేహానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ఓదార్చి టిడిపి పార్టీ అన్ని విధాల అండగా ఉంటామని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ కృష్ణమూర్తి తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉర్లాకలపాడులో రెండు పాడి ఆవులు మృతి

రాజవొమ్మంగి, మార్చి 18 జనం రిపోర్టర్:అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలంలోని ఉర్లాకలపాడు గ్రామంలో కోసూరి రాజు బాబు కు చెందిన రెండు పాడి ఆవులు మంగళవారం మృతి చెందాయి మెడ వంకర పోతూ నోటు నుంచి సొంగలు కారుస్తూ మృతి చెందుతున్నట్లు రైతు రాజబాబు తెలిపారు దీనిపై పశు వైద్య అధికారిని వివరణ కోరగా రసాయనాలు కలిసిన గడ్డి తినడం వలన ఇలా మృతి చెందడం జరుగుతుందని,పశు రైతులు పశువులను రోడ్లు బయటకు వదలవద్దని తెలిపారు

## లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ 2025లో పాల్గొన్న బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ...



జనం రిపోర్టర్ - బాపట్ల జిల్లా:-విజయవాడలోని ఇందిరాగాంధీ స్టేడియంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకగా చేపట్టిన ఏపీ లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ 2025లో పోటీల్లో సహచర ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లతో కలిసి బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొన్నారు.క్రీడా పోటీలను సభాపతి అయ్యన్న,ఉపసభాపతి రఘురామ కృష్ణంరాజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం చాలా సంతోషదాయకం అని అన్నారు.గతంలో ఎన్టీఆర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ క్రీడా సాంప్రదాయం నేడు కూటమి పాలనలో మరోసారి ప్రారంభం కావడం శుభపరిణామం అన్నారు.క్రీడల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు, ప్రజాప్రతినిధుల మధ్య ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా మూడు రోజుల పాటు ఈ క్రీడలను నిర్వహించడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలకు మూడు రోజుల పాటు ఇలాంటి కార్యక్రమాలు ఆటవిడుపుగా ఉంటాయని,మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.లెజిస్లేటర్స్ స్పోర్ట్స్ మీట్ సందర్భంగా సహచర శాసనసభ్యులతో కలిసి సరదాగా గడిపారు,వారితో ఫోటోలు దిగారు.

# స్పోర్ట్స్ న్యూస్

## న్యూజిలాండ్ ఓపెనర్ల ఊచకోత..
## రెండో టీ20లోనూ చిత్తైన పాక్



5 టీ20లు, మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ కోసం న్యూజిలాండ్‌లో పర్యటిస్తున్న పాక్ క్రికెట్ జట్టుకు మరో పరాభవం ఎదురైంది. టీ20 సిరీస్‌లో భాగంగా ఇవాళ (మార్చి 18) జరిగిన రెండో మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు పాక్‌ను 5 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడించింది.వర్షం కారణంగా 15 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాక్ 9 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. 46 పరుగులు చేసిన కెప్టెన్ సల్మాన్ అఘా టాప్ స్కోరర్‌గా నిలువగా.. షాదాబ్ ఖాన్ (26), షాహీన్ అఫ్రిది (22 నాటౌట్), మహ్మద్ హరీస్ (11), ఇర్ఫాన్ ఖాన్ (11), అబ్దుల్ సమద్ (11) రెండంకెల స్కోర్లు చేశారు. పాక్ ఇన్నింగ్స్‌లో హసన్ నవాజ్ (0), ఖుష్దిల్ షా (2), జహన్‌దాద్ ఖాన్ (0), హరీస్ రౌఫ్ (1) దారుణంగా విఫలమయ్యారు. న్యూజిలాండ్ బౌలర్లలో జేకబ్ డఫీ, బెన్ సియర్స్, జిమ్మీ నీషమ్, ఐష్ సోధి తలో రెండు వికెట్లు తీసి పాక్‌ను దెబ్బకొట్టారు. అనంతరం ఓ మోస్తరు లక్ష్య ఛేదనకు దిగిన న్యూజిలాండ్ ఆది నుంచే దూకుడుగా ఆడింది. ఓపెనర్లు టిమ్ సీఫర్ట్ (22 బంతుల్లో 45), ఫిన్ అలెన్ (16 బంతుల్లో 32) చెలరేగిపోయారు. వీరిద్దరి ధాటికి న్యూజిలాండ్ 4 ఓవర్లలోనే 50 పరుగుల మార్కును తాకింది. పాక్ స్టార్ పేసర్ షాహీన్ అఫ్రిది వేసిన ఇన్నింగ్స్ 3వ ఓవర్‌లో టిమ్ సీఫర్ట్ శివాలెత్తిపోయాడు. ఈ ఓవర్‌లో సీఫర్ట్ ఏకంగా నాలుగు సిక్సర్లు బాదాడు. అంతకుముందు మొహమ్మద్ అలీ వేసిన రెండో ఓవర్‌లో ఫిన్ అలెన్ కూడా చెలరేగాడు. ఈ ఓవర్‌లో అలెన్ మూడు సిక్సర్లు కొట్టాడు. వీరిద్దరూ క్రీజ్‌లో ఉండగా మ్యాచ్ 10 ఓవర్లలోనే ముగిస్తుందని అంతా అనుకున్నారు. అయితే పాక్ బౌలర్లు ఒక్కసారిగా ఫామ్‌లోకి రావడంతో న్యూజిలాండ్ 31 పరుగుల వ్యవధిలో 4 వికెట్లు కోల్పోయింది. మార్క్ చాప్‌మన్ (1), డారిల్ మిచెల్ (15), జిమ్మీ నీషమ్ (5) తక్కువ స్కోర్లకే ఔట్ కాగా.. మిచెల్ హే (21 నాటౌట్), కెప్టెన్ బ్రేస్‌వెల్ (5 నాటౌట్) న్యూజిలాండ్‌ను విజయతీరాలకు చేర్చారు. న్యూజిలాండ్ 13.1 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. పాక్ బౌలర్లలో హరీస్ రౌఫ్ 2, మొహమ్మద్ అలీ, ఖుష్దిల్ షా, జహన్‌దాద్ ఖాన్ తలో వికెట్ పడగొట్టారు. ఈ గెలుపుతో న్యూజిలాండ్ 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 2-0 ఆధిక్యంలోకి వెళ్లింది. అంతకుముందు తొలి మ్యాచ్‌లో కూడా న్యూజిలాండ్ పాక్‌ను చిత్తుగా ఓడించింది. మూడో టీ20 ఆక్లాండ్ వేదికగా మార్చి 21న జరుగ నుంది.

ఈ మ్యాచ్‌లో కూడా ఓడితే పాక్ సిరీస్‌ను కోల్పో తుంది.

## ఐపీఎల్‌లోనూ విజృంభిస్తా..
## ఢిల్లీకి టైటిల్ అందించడమే లక్ష్యం

దేశవాళీల్లో పరుగుల వరద పారించిన సీనియర్ బ్యాటర్ కరుణ్ నాయర్... ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లోనూ అదే జోరు కొన సాగిస్తానని ఆశా భావం వ్యక్తం చేశాడు. ఈ నెల 22 నుంచి ప్రారంభం కానున్న ఐపీఎల్ 18వ సీజన్‌లో కరుణ్ నాయర్ ఢిల్లీ క్యాపిటల్స్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

ఈ ఏడాది విజయ్ హజారే వన్డే టోర్నమెంట్‌లో 9 మ్యాచ్‌లు ఆడిన కరుణ్ నాయర్ 389.50 సగటుతో 779 పరుగులు చేశాడు. అందులో 5 సెంచరీలు ఉన్నాయి. ఇక రంజీ ట్రోఫీలోనూ అదే జోష్ కొనసాగిస్తూ 57.33 సగటు 4 సెంచరీల సాయంతో 860 పరుగులు చేసి విదర్భ జట్టు చాంపియన్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించాడు.

ఇప్పుడు ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు తొలిసారి ఐపీఎల్ టైటిల్ గెలవడంలోనూ కీలక పాత్ర పోషించాలని భావిస్తున్నాడు. 'చాన్నాళ్లుగా క్రికెట్ ఆడుతున్నా. కెరీర్‌లో ఎన్నో ఎత్తుపల్లాలు చూశాను. కిందపడ్డ ప్రతిసారీ అంతకు రెట్టింపు బలంతో పైకి లేవడానికి ప్రయత్నించా. ప్రస్తుతానికి ఐపీఎల్ మీదే దృష్టి పెట్టా.

జట్టుకు ఏం అవసరమో అది చేసేందుకు సిద్ధంగా ఉన్నా. అవకాశం వచ్చిన ప్రతి మ్యాచ్‌లో టీమ్ విజయం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తా. ఢిల్లీ జట్టుతో చేరడం ఆనందంగా ఉంది. ప్రతి మ్యాచ్... కెరీర్‌లో చివరిది అనే విధంగానే కష్టపడతా. ఢిల్లీ కొత్త కెప్టెన్ అక్షర్ పటేల్‌కు ఆటపై మంచి అవగాహన ఉంది. ఇటీవలి కాలంలో అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో మెరుగైన ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఇక కేఎల్ రాహుల్‌తో ఎన్నో ఏళ్ల అనుబంధం ఉంది. అతడి కెరీర్ ఆరంభం నుంచి దగ్గర నుంచి గమనించా. తిరిగి వాళ్లతో కలిసి ఆడేందుకు ఉత్సుకతతో ఉన్నా. క్యాపిటల్స్‌కు తొలిసారి కప్పు అందించేందుకు ప్రయత్నిస్తా' అని నాయర్ అన్నాడు.




## 4 వ రోజుసహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం




జనం రిపోర్టర్ బాపట్ల: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, డాక్టర్ ఎన్టీఆర్ ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాల, బాపట్ల వారు ఐ సి ఏ ఆర్- షెడ్యూల్డ్ క్యాస్ట్ సబ్ ప్లాన్ 2024-2025 సహకారంతో బాపట్ల జిల్లా ఈతేరు గ్రామంలో మంగళవారం 4వ రోజు సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం విజయవంతంగా జరిగింది. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షతన డాక్టర్ గౌతమి ప్రధాన పరిశోధకురాలు , సహ ప్రధాన పరిశోధకులు డాక్టర్ ఎస్ బ్లెస్సి సాగర్ , కె సౌజన్య సహజ సబ్బుల తయారీ శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఏ మణి గ డీన్ ఆఫ్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, ఆంగ్రు, గౌరవ అతిథులుగా డి సురేష్ కుమార్ డిఆర్డిఏ ఎపిఎం వెలుగు, శివకృష్ణ ఎల్ డి ఎం యూనియన్ బ్యాంక్, గ్రామ సర్పంచి మార్తమ్మ , కే కృష్ణవేణి రిసోర్స్ పర్సన్ హైదరాబాద్ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ మాట్లాడుతూ మనకు ఆహారం నీళ్లు ఎంత అవసరమో మన శరీరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం కోసం సబ్బు అనేది అంతే అవసరమని చెప్పడం జరిగింది. బయట దొరికే సబ్బులు రసాయనాలు ,రంగులు కలిపి తయారు చేయడం మనకు మన శరీరానికి మంచిది కాదని సహజంగా తయారు చేసుకునే సబ్బు మాత్రమే మంచిది అని అలాగే ఈ సబ్బు తయారీ చక్కగా




నేర్చుకొని ఒక పరిశ్రమ పెట్టుకుని ఆర్థికంగా కూడా స్థిరపడే ఉపయోగాలు ఉన్నాయని అన్నారు. అదేవిధంగా మహిళా సాధికారతకు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రధాన పరిశోధకురాలు డాక్టర్ ఈ గౌతమి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 400 మందికి ట్రైనింగ్ ఇవ్వడం జరిగిందని, మొదటి శిక్షణా కార్యక్రమానికి 126 మంది రెండవ శిక్షణ కార్యక్రమానికి 124 మంది మూడవ శిక్షణా కార్యక్రమానికి 116 మంది పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొని శిక్షణ పొందిన వారిలో జానకి అనే మహిళ తన స్వయంగా సబ్బును తయారు చేసుకొని తీసుకుని వచ్చి గౌరవ అతిథులకు చూపించడం జరిగింది. అలాగే ఈ శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఆహార విజ్ఞాన శాస్త్ర కళాశాల అధ్యాపకులకు ధన్యవాదాలు తెలపడం జరిగింది. బ్లిస్ బ్లూమ్ హెర్బల్స్ లక్ష్మి సోము గారు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నేర్పటం కంటే నేర్చుకోవడం అనేది చాలా ముఖ్యమని చెప్పారు .గ్రామ ప్రజలు ఉత్సాహంగా సబ్బు తయారు చేసే శిక్షణా కార్యక్రమంలో పాల్గొని చక్కగా సబ్బు తయారు చేసే పద్ధతి తెలుసుకున్నందుకు మరియు సహాయ సహకారాలు అందించినందుకు ధన్యవాదాలు తెలిపారు. డి సురేష్ కుమార్ డిఆర్డిఏ ఎపిఎం వెలుగు మాట్లాడుతూ సహజంగా తయారుచేసిన




సభ్యులకు మరియు బయట నుంచి కొనుగోలు చేసిన సబ్బులకు చాలా వ్యత్యాసం ఉంటుందని తెలిపారు ఇంట్లోనే సబ్బును తయారు చేసుకోవడం వలన మంచి ఆరోగ్యం మరియు ఆర్థికంగా కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. శివ కృష్ణ గారు ఎల్డీఎం యూనియన్ బ్యాంక్ మాట్లాడుతూ ఇటువంటి సభ్యుల తయారీ కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి బ్యాంకు నుండి లోన్ ఏ విధంగా తీసుకోవచ్చు అనే విషయం తెలపడం జరిగింది. గ్రామ సర్పంచ్ మార్తమ్మ మాట్లాడుతూ ఈ గ్రామాన్ని ఎంచుకుని ఈ గ్రామంలో ఈ శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ఆహార విజ్ఞాన శాస్త్ర కళాశాల వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఏ మనీ మాట్లాడుతూ సహజ సబ్బు తయారీ వలన కుటుంబ ఆదాయం ,గ్రామ ఆదాయం పెరుగుతుందని చెప్పారు. రైతులు ఆర్థికంగా బలంగా ఉండాలంటే ఒక వ్యవసాయమే కాకుండా ఇలా చిన్న చిన్న పరిశ్రమలతో ఆర్థికంగా అభివృద్ధి చెందడం జరుగుతుందని చెప్పారు. నాణ్యమైన ముడి సరుకులతో ఎలాంటి రసాయనాలు లేకుండా సబ్బు తయారు చేయడం నేర్చుకోవడం వలన ఎన్నో లాభాలు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు 135 మంది గ్రామస్తులు పాల్గొని సహజ సబ్బుల తయారీ శిక్షణ పొందడం జరిగింది. షెడ్యూల్డ్ కులాల వారి ఆదాయ ఉత్పత్తి మరియు జీవనోపాధి మెరుగుదల కొరకు జరిగిన నాలుగవ శిక్షణా కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, ఈతేరు గ్రామ ప్రజలు మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్త కారు విడుదల చేసిన మహీంద్రా..
## ఎబోనీ ఎడిషన్?తో మార్కెట్లో సంచలనం




ప్రముఖ దేశీయ ఆటోమొబైల్ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రాకు చెందిన ఎస్‌యూవీ 'ఎక్స్ యూవీ 700'కు మార్కెట్లో ప్రస్తుతం భారీ డిమాండ్ ఉంది. బెస్ట్ మైలేజీ, సూపర్బ్ లుకింగ్, మంచి సేఫ్టీ ఫీచర్లు ఉన్న కారణంగా ఈ కారును కొనుగోలు చేసేందుకు చాలా మంది ఆసక్తి కనబరుస్తున్నారు.

ప్రస్తుతం రోడ్ల మీద ఎక్కువగా మహీంద్రా ఎక్స్ యూవీ 700 కార్లు కనిపిస్తున్నాయి.

మార్కెట్లోకి ప్రవేశించిన అతి తక్కువ కాలంలోనే రెండు లక్షల యూనిట్ల విక్రయాలను పూర్తి చేసుకుంది. ఎక్స్‌యూవీ 700ని మార్కెట్లోకి రిలీజ్ చేసి దాదాపు మూడేళ్లు దాటింది. అప్పటి నుంచి అమ్మకాల్లో మంచి వృద్ధి సాధిస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని మహీంద్రా XUV 700 ఇప్పుడు గత కొన్ని వారాలుగా బ్లాక్ ఎడిషన్ వెర్షన్లో ఇండియా కార్ మార్కెట్లో లాంచ్ అయిన ఎస్ యూవీల జాబితాలో చేరింది. మహీంద్రా XUV 700 ఎబోనీ ఎడిషన్ (బ్లాక్ ఎడిషన్) లాంచ్ చేసింది. కొత్త ఎబోనీ ఎడిషన్ ఎక్స్టర్నల్, ఇంటర్నల్ క్యాబిన్ లోపల కాస్మొటిక్ అప్ డేట్లతో వస్తుంది. గత రెండు వారాల్లో డార్క్ ఎడిషన్ లేదా బ్లాక్ ఎడిషన్ పొందిన టాటా సఫారీ, టాటా హారియర్, ఇతర SUV ల తర్వాత మహీంద్రా XUV 700 ఎబోనీ ఎడిషన్ మార్చి 17న భారతదేశంలో రిలీజ్ అయింది. స్టాండర్డ్ వెర్షన్‌తో పోలిస్తే ఈ SUV సాధారణ వెర్షన్ లాగానే ఉంటుంది.



ఎబోనీ ఎడిషన్ అప్‌డేట్‌లు:

ఎక్స్టర్నల్ గా చూస్తే SUV స్టీల్త్ బ్లాక్ కలర్ థీమ్‌ను కలిగి ఉంటుంది. కొన్ని కీలకమైన డిజైన్ అంశాల్లో బ్రష్డ్ సిల్వర్ స్కిడ్ ప్లేట్స్, బ్లాక్ ఆన్ బ్లాక్ గ్రిల్ ఇన్సర్ట్స్, బ్లాక్డ్ అవుట్ ORVM ఉన్నాయి. దీనికి 18-ఇంచుల బ్లాక్ అల్లాయ్ వీల్స్ ఇచ్చారు.

అలాగే, బ్లాక్, సిల్వర్ ఎక్స్టర్నల్ కలర్ ఈ SUV కి స్పెషల్ లుక్ తెస్తుంది. మహీంద్రా XUV 700 ఎబోనీ ఎడిషన్‌లోని మిగిలిన భాగం ఇంటీరియర్‌పై అనేక కాస్మోటిక్ అప్ డేట్స్ అందించింది. క్యాబిన్‌లో సెంటర్ కన్సోల్, డోర్ ప్యానెల్స్ వెంట బ్లాక్ లెథరెట్ అప్హోల్స్టరీ, బ్లాక్ ట్రిమ్స్, సిల్వర్ యాక్సెంట్స్ ఉన్నాయి.

డ్యూయల్ టోన్ థీమ్ కోసం లేత గ్రే కలర్ రూఫ్ లైనర్ జోడించారు. XUV 700 ఎబోనీ ఎడిషన్ క్యాబిన్ లోపల ఉన్న కొన్ని ఇతర డిజైన్ అంశాలలో డార్క్ క్రోమ్ AC వెంట్స్ ఉన్నాయి. కారు బేసిక్ వెర్షన్‌లోని అన్ని ఫీచర్లను కలిగి ఉంటుంది.

వేరియంట్స్, ధర: మహీంద్రా XUV700 ఎబోనీ ఎడిషన్ AX7, AX7L ట్రిమ్స్ 7-సీటర్ ఫార్వాడ్ వెర్షన్‌లపై ఆధారపడి ఉంటుంది. XUV7 బేస్ డ్ XUV 700 ఎబోనీ ఎడిషన్ ధర ఇండియాలో ఎక్స్-షోరూమ్ రూ.19.64 లక్షల నుండి రూ. 21.79 లక్షలుగా కంపెనీ నిర్ణయించింది.

అలాగే మహీంద్రా XUV 700 ఎబోనీ ఎడిషన్ AX7L వేరియంట్ ధర రూ. 23.34 లక్షల నుండి రూ. 24.14 లక్షల(ఎక్స్-షోరూమ్ ) మధ్య ఉండనుంది. ప్రస్తుతం ఇండియాలోని చాలా బ్రాండ్లు వినియోగదారులకు డార్క్ ఎడిషన్లను అందిస్తున్నాయి. మహీంద్రా కొత్త XUV 700 ఎబోనీ ఎడిషన్ ఎంత ప్రజాదరణ పొందుతుందో చూడాలి.

డ్రైవ్‌స్పార్క్ తెలుగు వెబ్‌సైట్ ఆటోమొబైల్‌కి సంబంధించిన తాజా వార్తలను అందిస్తుంది. వివిధ సోషల్ మీడియాల ద్వారా సరికొత్త వార్తలను ఎప్పటికప్పుడు యూజర్లకు చేరవేస్తుంది. తాజా కార్ల వార్తలు, బైక్ వార్తలు, టెస్ట్ డ్రైవ్ రివ్యూల వీడియోల కోసం మా Facebook, Instagram, YouTube పేజీలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు. అలానే మీతోటి స్నేహితులతో ఈ వార్తను పంచుకోగలరు. ధన్యవాదాలు.

## త్వరలో బంగారం ధర లకారం! తులం ఎంతంటే..



స్థిర ఆదాయం సమకూర్చే కమోడిటీ మార్కెట్లపైపు పెట్టుబడిదారులు మొగ్గు చూపుతున్నారు. అందులో భాగంగా బంగారం ధరల్లో మార్పులు వస్తున్నాయని నిపుణులు చెబుతున్నారు. గత కొన్ని రోజులుగా భారీగా పెరుగుతున్న బంగారం ధర మరింత పెరిగే అవకాశం ఉందని కొందరు అంచనా వేస్తున్నారు. త్వరలో తులం రూ.లక్షకు చేరుతుందని చెబుతున్నారు. వివిధ ప్రాంతాల్లో మంగళవారం రోజున గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో ఈ కథనంలో తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, ప్రొద్దుటూరు, బెంగళూరు, ముంబై ప్రాంతాల్లో ఒక తులం బంగారం ధరలు రూ.82,500 (22 క్యారెట్స్), రూ.90,000 (24 క్యారెట్స్) వద్ద ఉన్నాయి. సోమవారం ధరలతో పోలిస్తే ఈ రోజు 10 గ్రాముల బంగారం ధర వరుసగా రూ.400, రూ.440 పెరిగింది. చెన్నైలో మంగళవారం 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధరలు రూ.400, 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ.440 పెరిగింది. దీంతో గోల్డ్ రేటు రూ.82,500 (22 క్యారెట్స్ 10 గ్రామ్స్ గోల్డ్), రూ.90,000 (24 క్యారెట్స్ 10 గ్రామ్ గోల్డ్)కు చేరింది. దేశ రాజధాని నగరం దిల్లీలో బంగారం ధర నిన్నటితో పోలిస్తే పెరిగింది. ఈ రోజు 10 గ్రాముల 22 క్యారెట్స్ పసిడి ధర రూ.400 పెరిగి రూ.82,650కు చేరుకోగా.. 24 క్యారెట్ల ధర రూ.440 పెరిగి రూ.90,150 వద్దకు చేరింది.

వెండి ధరలు

బంగారం ధరల మాదిరిగానే మంగళవారం వెండి ధర ల్లోనూ మార్పులు కనిపించాయి. నిన్నటి ధరలతో పోలిస్తే వెండి కేజీపై ఏకంగా రూ.1,100 పెరిగి రూ.1,13,000 వద్దకు చేరింది.

**: పైన పేర్కొన్న బంగారం, వెండి ధరలు సూచనపూర్వకమైనవి మాత్రమే. వీటిపై జీఎస్టీ, టీసీఎస్, ఇతర పన్నులు, సుంకాలు అదనంగా ఉండవచ్చు. ఖచ్చితమైన ధరల కోసం మీ స్థానిక నగల దుకాణంలో సంప్రదించండి.)**




EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com